సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 19 మార్చి 2024 : పేజీలు 10

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని
# సందర్శించిన కలెక్టర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పదో తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని, పరీక్ష కేంద్రాల్లో ఏలాంటి లోటుపాట్లు లేకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరిని నిశితంగా తనిఖీచేసి, పరీక్ష కేంద్రం లోపలికి పంపాలని,పరీక్ష కేంద్రాల్లో ఏట్టి పరిస్థితుల్లోను సెల్‌ఫోన్లను అనుమతించరాదని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం ఖైరతాబాద్‌లోని నిర్మల ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట జిల్లా కలెక్టరు పరీక్ష కేంద్రంలోనికి వెళ్ళె ముందు కలెక్టర్ తన సెల్‌ఫోన్‌ను సెక్యూరిటీ పోలీసులకు అందజేశారు. పోలీసులు తనిఖీచేసిన అనంతరం కలెక్టరు పరీక్ష కేంద్రంలోనికి వెళ్ళి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మార్చి,18వ తేదినుంచి ఏప్రిల్,2వ తేదివరకు జరిగే పదో తరగతి వార్షిక పరీక్ష ల్లో ఏలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందిగా,ప్రశాంతంగా పరీక్షలు జరిగేలా చూడాలన్నారు. పోలీసులు తనిఖీచేసి అనంతరం పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా త్రాగునీరు,అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రం ముందు భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాతనే లోనికి పంపాలని,సెల్‌ఫోన్‌ను అనుమతించవద్దని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్ ,ఇన్విజిలేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ మేయర్‌గా
# దొంతగాని శాంతికోటేష్‌గౌడ్

- మేకల కావ్యకు వ్యతిరేకంగా 19 మంది కార్పొరేటర్ల సంతకాలు
- ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన శాంతిగౌడ్
- ప్రమాణస్వీకారం చేయించిన ఎన్నికల అధికారులు
- శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుధీర్‌రెడ్డి, జడ్పిచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, డిప్యూటి మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు



జవహర్ నగర్ , మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ 18వ డివిజన్ కార్పోరేటర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్ కార్పోరేషన్ కార్యలయంలో మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20న బీఆర్ఎస్ మేయర్ మేకల కావ్యపై నిర్వహించిన అవిశ్వాస తీర్మాణంలో 19 మంది కార్పోరేటర్లు వ్యతిరేకంగా సంతకాలు పెట్టడంతో సోమవారం కొత్త మేయర్‌కు ఎన్నిక నిర్వహించారు. కాంగ్రెస్ మేయర్ అభ్యర్థిగా దొంతగాని శాంతికోటేష్‌గౌడ్‌కు 18 మంది కార్పోరేటర్లు అనుకూలంగా మద్దతు తెలపడం తో శాంతి కోటేష్‌గౌడ్ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన శాంతికోటేష్‌గౌడ్‌ను ఎన్నికల మిగతా 2లో

# ఏసీబీ వలలో ఏసీపీ

- నిజాంపేట్ కార్పొరేషన్‌లో ఎసిబి దాడులు
- లక్షన్నర తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన ఏసీపీ శ్రీనివాస్ రావు
- 4 గంటల విచారణ
- మూడు బృందాల విచారణ
- కమిషనర్, మేయర్ భర్తపై లోతైన విచారణ చేయాలి: సతీష్ ఎన్ఎంసి ప్రెసిడెంట్







కుత్బుల్లాపూర్, మార్చి 18( మేజర్ న్యూస్): నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్ రావు లక్షన్నర లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు చిక్కాడు. ఓ టీ పాయింట్, చెన్న పట్నం చీరలు అనే శారీ హౌస్ కు సైన్ బోర్డ్ కు అనుమతుల కోసం ఇరువురి వద్ద లక్షన్నర డిమాండ్ చేయగా టిఆర్ఎస్ ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ రాములు నాయక్ మధ్యవర్తిత్వం వహించి డబ్బు ఇస్తుండగా ఏసీపీ శ్రీనివాస్ రావును ఎసిబి అధికారులు పట్టుకున్నారు. మిగతా 2లో

# అక్రమ భవనానికి చక చక రంగులు

- మూడేళ్లలో రూ.6 కోట్లకు పడగలెత్తిన టిపిఎస్
- రెండంతస్తులకు అనుమతి ఐదంతస్తుల నిర్మాణం
- అంతా తానై నడిపించిన టిపిఎస్ కిష్టయ్య ఏసీబీకి పట్టుబడ్డా మారని తీరు
- జిహెచ్ఎంసి ఆదాయానికి రూ.20 లక్షల గండి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; కేవలం మూడు సంవత్సరాల కాలంలోనే ఏకంగా రూ. 6కోట్ల ఆస్తులను కూడబెట్టిన టిపిఎస్ వ్యవహార శైలిపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సరూర్ నగర్ సర్కిల్ పరిధిలో ఎక్కడ నిర్మాణాలు జరిగిన గద్దల వాలిపోయి అన్ని తానే చూసుకుంటాను అంటూ నమ్మబలికి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నిర్మాణదారుల వద్ద నుంచి కోట్లాది రూపాయలు దండుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సరూర్ నగర్ సర్కిల్ పరిధిలో టిపిఎస్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న కిష్టయ్య గతంలో ఏసీబీకి పట్టుబడినప్పటికీ వసూళ్ల విషయంలో మాత్రం తగ్గేదే లేదంటూ భారీగా అక్రమార్జన చేశాడని పలువురు ఆరోపిస్తున్నారు. కిష్టయ్య పై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నప్పటికీ జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు మిగతా 2లో

సూర్య

మంగళవారం
19 మార్చి 2024

# అక్రమ భవనానికి చక చక రంగులు

**మొదటి పేజీ తరువాయి :**చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఆయన ఆగడాలో రోజురోజుకు మితిమీరుతున్నాయి. సరూర్నగర్ ఏసిపి రాందాస్ అండదండలతో సర్కిల్ పరిధిలో అక్రమ భవన నిర్మాణాలకు టిపిఎస్ అండగా నిలబడి పెద్ద ఎత్తున జేబులు నింపుకుంటున్నాడు. అక్రమ నిర్మాణాలకు సంబంధించి ఎన్ని ఫిర్యాదులు వచ్చినా ఫిర్యాదులను ఆసరాగా చేసుకుని మరోసారి నిర్మాణదారుల వద్ద కాసులు దండుకోవడమే పనిగా పెట్టుకున్నాడు. ఇటీవల మోహన్ నగర్ లోని ప్రధాన రోడ్డు పక్కన అక్రమ భవనం నిర్మాణం పై ఫిర్యాదు వస్తే అతని వద్ద లక్షల రూపాయలు వసూలు చేశాడు. తాజాగా న్యూ దిల్ సుఖ్ నగర్, ద్వారకాపురి కాలనీలో రెండు రెండంతస్తుల భవనాలకు అనుమతులు తీసుకొని ఏకంగా ఐదు అంతస్తులతో రెండు భవనాలను నిర్మాణం చేస్తున్నారు. ఈ విషయమై స్థానికులు జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేయగా టిపిఎస్ కిష్టయ్య సదరు భవన యజమానితో మాట్లాడి మరోసారి తన చేతివాటాన్ని ప్రదర్శించాడు. అక్రమ భవన నిర్మాణానికి సంబంధించి ఫిర్యాదు రాగానే భవన యజమానితో మాట్లాడి వెంటనే ఆ భవనానికి రంగులు వేయించాడు. అదేవిధంగా అక్రమ భవన నిర్మాణానికి సంబంధించి ఎవరు అడ్డు తగలకుండా ఉండేందుకు కిష్టయ్య సూచన మేరకు న్యాయస్థానం ద్వారా స్టే కూడా తెచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. 500 గజాల స్థలంలో భవన నిర్మాణం చేపడితే జిహెచ్ఎంసి కి సుమారు రూ.20 లక్షల ఆదాయం సమకూరనుంది. కానీ మార్టిగేజ్ ను తప్పించుకోవడని ప్లాట్ ను రెండుగా విభజించి కేవలం రెండంతస్తుల రెండు భవనాలకు అనుమతులు ఇప్పించిన కిష్టయ్య సదరు భవన నిర్మాణ దారిని వద్ద లక్షలాది రూపాయలు వసూలు చేసి ఐదు అంతస్థుల భవనం దగ్గరుండి కట్టించారాని తీవ్రంగా ఆరోపణలు ఉన్నాయి. సొంతంగా జేబులు నింపుకోవడని ..జిహెచ్ఎంసి ఖజానాకు గండి కొట్టాడు. ఇలా సర్కిల్ పరిధిలో అక్రమంగా నిర్మాణం అవుతున్న అనేక భవన నిర్మాణదారుల వద్ద కిష్టయ్య లక్షలాది రూపాయలు వసూలు చేసి కేవలం మూడు సంవత్సరాల కాలంలోనే సుమారు రూ.6కోట్లకు పైగా ఆస్తులు పెంచుకున్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమార్జునే ధ్యేయంగా పనిచేస్తున్న కిష్టయ్యను గతంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నప్పటికీ గత అనుభవాన్ని మరిచి చేతివాటాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నాడు. అక్రమ భవన నిర్మాణాలకు ఆజ్యం పోస్తూ జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్న ఇటువంటి అధికారులపై జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టకపోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## దైవ చింతన కోసం సయమం కేటాయించాలి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి వ్యక్తికి దైనందిన కార్యకలాపాల వత్తిడిని దూరం చేసుకునేందుకు ఆలయాల సందర్శన, దైవారాధన ఉపకరిస్తుందని, దైవ చింతన కోసం సయమం కేటాయించలేక పోతున్నారని, ఆ ధోరణి మారాలని, ఎన్ని ఒత్తిళ్లు ఉన్న ఆధ్యాత్మిక చింతనతోనే ఉపశమనం లభిస్తుందనే విషయాన్ని మరువరాదని ఎమ్మెల్యే వివేకానంద పేర్కొన్నారు.సోమవారం 132 – జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అధ్వర్యంలో త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై, స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ దేవాలయాల సందర్శనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడి కరుణా కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, కాలే నాగేష్, ఎల్లా గౌడ్, విజయ హరీష్, కాలే గణేష్, మహిళా నాయకురాలు శ్రీదేవి రెడ్డి, సత్యనారాయణ, మాధవ రెడ్డి, సిద్దిక్, ఆలయ కమిటీ అధ్యక్షులు ఎస్.తిరుమల రావు, ప్రధాన కార్యదర్శి ఎస్.మాధవరెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్. వెంకటేశం, కోశాధికారి కే.రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి

**• జాతీయ జర్నలిస్టు సంఘాల డిమాండ్ • కోల్ కతాలో ముగిసిన ఐఎఫ్ డబ్ల్యూజే సమావేశాలు**

హైదరాబాద్, మేజర్న్యూస్ : దేశవ్యాప్తంగా పాత్రికేయులకు, పాత్రికేయేతర సిబ్బందికి మెరుగైన వేతనాల కోసం కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని పలు జాతీయ జర్నలిస్టు సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. నూతన వేజ్ బోర్డులో ప్రింట్ మీడియా జర్నలిస్టుతో పాటు ఎలక్ట్రానిక్, వెబ్, సోషల్ మీడియా జర్నలిస్టులను చేర్చాలని డిమాండ్ చేశాయి. సోమవారం కోల్ కతాలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స(ఐఎఫ్ డబ్ల్యూజే) రెండు రోజుల జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు ముగింపు సందర్భంగా ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స(ఐఎఫ్ డబ్ల్యూజే), పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్స్ ఫెడరేషన్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స (ఎన్ యూజే) తదితర సంఘాలతో కూడిన నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్స ఆర్గనైజేషన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు చెందిన దాదాపు రెండు వందల మంది ప్రతినిధులు పాల్గొన్నారు. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.1955 నాటి వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని సవరించి, ప్రింట్ మీడియాతో పాటు ఎలక్ట్రానిక్, వెబ్, సోషల్ మీడియాలను చట్టం పరిధిలోకి తీసుకురావాలని సమావేశం కోరింది. పార్ట్ టైం రిపోర్టర్లు, గ్రామీణ విలేకరులకు వేజ్ బోర్డు అమలు చేయాలని, జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సమావేశం డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో మీడియా సంస్థలు జర్నలిస్టులను చట్టవిరుద్ధంగా, అక్రమంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నాయని ఆరోపిస్తూ,ఈ అక్రమ తొలగింపులను సమావేశం తీవ్రంగా ఖండించింది. అక్రమ తొలగింపు చర్యలపై న్యాయ పోరాటం చేయడానికి జాతీయస్థాయి లీగల్ కౌన్సిల్ ను ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది. దేశవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల అక్రమ తొలగింపు కేసులు, వేజ్ బోర్డు కేసులను లీగల్ కౌన్సిల్ కు అప్పగించాలని తీర్మానించారు. ప్రెస్ కౌన్సిల్ స్థానంలో జాతీయ స్థాయిలో మీడియా కౌన్సిల్ ఏర్పాటు చేయాలని, మీడియా కౌన్సిల్ కు అధికారాలను కల్పించి వివిధ జాతీయ స్థాయి జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం




చేయాలని సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అదేవిధంగా జాతీయ స్థాయిలో జర్నలిస్టులకు పెన్షన్ విధానం తీసుకురావాలని, వివిధ రాష్ట్రాలలో జర్నలిస్టు సంక్షమ నిధిని ఏర్పాటు చేయాలని సమావేశం కోరింది. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలలో జర్నలిస్టుల సమస్యలపై ఆయా రాష్ట్రాల ప్రతినిధులు నివేదికలు సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, గ్రామీణ జర్నలిస్టుల స్థితి గతులు, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు తదితర సమస్యలపై ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య నివేదించారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ దులియా, ఎన్ యూజే అధ్యక్షుడు అశోక్ మాలిక్, సెక్రటరీ జనరల్ శర్మ పీటీఐ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఇందుకాంత్ దీక్షిత్, ప్రధాన కార్యదర్శి బలరాం సింగ్ దహియా, ఐఎఫ్ డబ్ల్యూజే ఉపాధ్యక్షులు విశ్వదేవ్ రావు, మోహన్ కుమార్, సంతోష్ చతుర్వేది, అతుల్ పాల్, విజయ్ పాల్(త్రిపుర), సంతోష్ మధుకర్(బీహార్) తదితరులు పాల్గొన్నారు. సమావేశాల అనంతరం జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు కోల్ కతాలోని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా(పీటీఐ) కార్యాలయాన్ని సందర్శించారు.

## జవహర్‌నగర్ మేయర్‌గా
# దొంతగాని శాంతికోటేష్‌గౌడ్

**మొదటి పేజీ తరువాయి :**అధికారులు, ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి, కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డిలు ఎన్నిక పత్రాన్ని అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, జడ్పిచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ , కార్పొరేటర్లు తదితరులు నూతన మేయర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన మేయర్ శాంతిగౌడ్ మాట్లాడుతూ...మాజీ మేయర్ మేకల కావ్య ప్రజల సమస్యలను పట్టించుకోలేదన్నారు. అమె ఒంటెత్తు పోకడల వ ల్లే జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని అన్ని డివిజన్‌లు అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. ప్రజా సమస్యల వ్యతిరేకి అయిన అమెకు కార్పొరేటర్లు తగిన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. 2025 నాటికి జవహర్ నగర్ కార్పొరేషన్ రూపురేఖలు మార్చడమే తన లక్ష్యమన్నారు. అందరి కార్పొరేటర్లను కలుపుకుని 28 డివిజన్‌లలో సమస్యలు లేకుండా అన్ని విధాల అభివృద్ది పరుస్తామని చెప్పారు. పార్కు స్థలాలను కబ్జాలకు గురికాకుండా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గోన్నారు. **ఎస్‌హెచ్‌ఓ నాగరాజు నేతృత్వంలో భారీ బందోబస్తూ....** జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌ఓ గాజుల నాగరాజు నేతృత్వంలో కార్యలయం వద్ద భారీ బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. డీఐ శ్రీనివాస్, ఎస్సైలు అనీల్‌కుమార్, అనీల్‌రెడ్డి, లక్ష్మన్, సిబ్బంది బందొబస్తులో పాల్గోన్నారు.

# ఏసీబీ వలలో ఏసీపీ

**మొదటి పేజీ తరువాయి :**విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎసిబి అధికారులు సాయంత్రం 4: 30 గంటలకు నిజాంపేట్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ కార్యాలయానికి చేరుకుని శ్రీనివాస్ రావు ను పట్టుకున్న ఆనంతరం సిబ్బంది ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఏసీపీ శ్రీనివాస్ రావు , రాములు నాయక్ లను వేర్వేరుగా విచారించిన అనంతరం కంప్యూటర్ ఆపరేటర్ దీపను సైతం విచారించారు. ఇలా కార్యాలయంలో 4 గంటల పాటు విచారించిన ఏసిబి డిఎస్పీ మాజీద్ ఖాన్ మాట్లాడుతూ మూడు వేర్వేరు బృఎందాలుగా విడిపోయి విచారిస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాస్ రావు ఆస్తులపై దృఎష్టి పెట్టామని తెలిపారు..

**కమిషనర్, మేయర్ భర్త పై విచారణ చేయాలి : సతీష్ ఎన్ ఎంసి ప్రెసిడెంట్**

నిజాంపేట్ కమిషనర్‌గా వెటర్నరీ డాక్టర్ ను తీసుకొచ్చి పాలనను అంధకారం చేశారన్నారు. అడ్మినిస్ట్రేషన్ తెలియని వ్యక్తికి పగ్గాల అప్పగించి అబాసుపాలు చేశారన్నారు. ఇక అక్రమ నిర్మాణాలు, ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్, రెవెన్యూ నుండి కమిషనర్, మేయర్ భర్తలు విచ్చలవుడిగా వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. ఏసిబి కార్పొరేర్షన్ లోని కమిషనర్, మేయర్ భర్త పై ఫోకస్ చేసి కార్పొరేషన్ ఏర్పడ్డ దగ్గిరి ప్రతి ఫైల్ ను విచరించాలని డిమాండ్ చేశారు.

# వంశీచంద్ రెడ్డి విజయం ఖాయం

## అభినందనలు తెలిపిన పివి రవి శేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్న్యూస్ : మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అత్యధిక మెజార్టీ తో విజయం సాధిస్తున్నారని కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం జుబ్లీహిల్స్ లోని కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి నివాసానికి వచ్చిన వంశీచందర్ రెడ్డిని కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్యనాయకులు చిట్లపల్లి వెంకట్రాంరెడ్డి ,అంగడ్రాయచూర్ రాంరెడ్డి లతో కలసి రవి శేఖర్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానం మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భముగా వంశీచంద్ రెడ్డి ని అభినందించారు.

## కేర్ ఆసుపత్రి బంజారాహిల్స్‌లో బరియాట్రిక్ వైద్య చికిత్స పొందిన రోగుల ఆత్మీయ సమ్మేళనం - కేర్ కనెక్ట్



సోమాజిగూడ/మేజర్ న్యూస్:హైదరాబాద్ 18 మార్చ్ 2024: ప్రముఖ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి కేర్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ బరియాట్రిక్ వైద్య చికిత్స పొందిన రోగుల కోసం 'కేర్ కనెక్ట్' పేరిట వినూత్న కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా వైద్యులు, రోగుల మధ్య స్నేహపూరిత, అనుబంధ వాతావరణం పొందించడంతోపాటు వారిలో మనోధైర్యాన్ని కల్పించే లక్ష్యంతో కృాఎషి చేస్తుంది. బంజారాహిల్స్‌్లోని కేర్ ఆస్పత్రిలో సోమవారం వైద్య చికిత్స పొందిన రోగుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. బంజారాహిల్స్ కేర్ ఆస్పత్రి విభాగధిపతి హెచ్ సి ఓ ఓ క్రమాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధిక బరువు కలిగిన వారు చికిత్స పొందిన రోగులు, వారి కుటుంబ సభ్యులు, వారికి వైద్యం అందించిన వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.తొలుత కేర్ ఆస్పత్రి ఆతిథ్య రోగుల సి.ఓ.ఓ. క్రమాన్ మాట్లాడుతూ కార్యక్రమానికి స్వాగతం పలికారు. ఊబకాయంతో బాధపడుతున్న రోగుల్లో మనోనిబ్బరం, శరీర ఆరోగ్యం మెరుగుదలే ముఖ్యంగా లక్ష్యంగా కేర్ కనెక్ట్ కార్యక్రమం చేపట్టామన్నారు. వివిధ రకాల వైద్య చికిత్సలు పొందిన రోగుల చికిత్సల అనంతర జీవన ప్రయాణంలో రోగి ఆరోగ్యంలో మెరుగుదల, కుటుంబ సభ్యుల సహకారం, సమాజంలో జీవనశైలి విధానాలను వివరించారు. వైద్యులు, వైద్య సిబ్బందితో రోగుల సమ్మేళనం వల్ల వారిలో మరింత ఉత్సాహం కలుగుతుందని, ఆరోగ్యంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించవచ్చని అభిప్రాయపడ్డారు.బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ క్లినికల్ డైరెక్టర్ హెచ్ఓడి – సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, మినిమల్ యాక్సెస్ బేరియాట్రిక్ సర్జన్ డాక్టర్ కృాఎష్ణ మోహన్ వై, మాట్లాడుతూ మనదేశంలో ఊబకాయం యొక్క ప్రాబల్యం నాలుగింట ఒక వంతు మందిని ప్రభావితం చేయడం మరియు 5% మంది అనారోగ్య స్థూలకాయంతో పోరాడుతున్నట్లు గత 15 సంవత్సరాలలో, ఊబకాయం రేటు మహిళల్లో రెట్టింపు మరియు పురుషులలో 2.5 రెట్లు పెరిగినది ఆయన ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు . ఒబేసిటీ అండ్ మెటబాలిక్ సర్జరీ సొసైటీ ఆఫ్ ఇండియా () నివేదించిన ప్రకారం, బారియాట్రిక్ సర్జరీలలో గణనీయమైన పెరుగుదల ఉందని తెలిపారు. కేర్ కనెక్ట్ ప్రోగ్రామ్ ద్వారా, రోగులు స్వేచ్ఛగా అనుభవాలను మార్పిడి చేసుకునే సపోర్టివ్ కమ్యూనిటీని స్థాపించడానికి కేర్ ఆసుపత్రి ప్రయాణం చేస్తున్నట్లు మరియు , వారి శస్త్రచికిత్స అనంతర ప్రయాణాలలో ఒకరికొకరు సహాయపడతాయిని ఆయన పేర్కొన్నారు. బేరియాట్రిక్ శస్త్రచికిత్స బరువు తగ్గడాన్ని సులభతరం చేయడమే కాకుండా, టైప్ 2 డయాబెటిస్, హైపర్టెన్షన్, డైస్లిపిడెమియా, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (), హైపోథైరాయిడిజం మరియు స్లీప్ అప్నియా వంటి సంబంధిత కొమొర్బిడిటీలలో గణనీయమైన మెరుగుదలలను అందచేస్తుదని ఆయన తెలిపారు.స్థూలకాయానికి సంబంధించిన ఆరోగ్య సమస్యలను పరిష్కరించాల్సిన ఆవశ్యకతను ఎంతగాను ఉదానట్లు , కేర్ ఆసుపత్రి డాక్టర్ వేణుగోపాల్ పరీక్ సీనియర్ కన్సల్టెంట్, లాపరాస్కోపిక్, రోబోటిక్ బేరియాట్రిక్ సర్జన్, తెలిపారు భారతదేశంలో ఊబకాయం మహమ్మారి విపరీతంగా పెరుగుతోందిని , సరైన బరువును నిర్వహించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతులను అవలంబించడం అవసరంని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వైద్య చికిత్సలు చేయించుకున్న రోగులు మాట్లాడుతూ, తమ అనుభవాలను వివరించారు. ఆశావాహ సానుకూల దృాఎక్పథంతో ఎలా జీవనం సాగిస్తున్నారో తెలిపారు. జీవితం పట్ల ఏర్పరచుకున్న నూతన అనుభూతిని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కేర్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అజిత్ జైన్ క్లినికల్ డైటీషియన్ శ్రీమతి స్మ్మ , వైద్యులు, వైద్య సిబ్బంది, వైద్యఎం పొందిన రోగులు పాల్గొన్నారు.

# 23న ఫాల్కనర్ యూనివర్సిటీ స్పాట్ అడ్మిషన్లు

హైదరాబాద్ ,మేజర్ న్యూస్: అంతర్జాతీయ వైవిధ్యాన్ని పెంపొందించడానికి తన విద్యా పరమైన శ్రేష్ఠతకు,నిబద్ధతకు ప్రసిద్ధి చెందిన ఫాల్కనర్ యూనివర్సిటీ భారతదేశం నుంచి విద్యార్థులను చేర్చుకునే లక్ష్యంతో ఒక వ్యూహాత్మక కార్యక్రమాన్ని ప్రకటించింది. యూనివర్సిటీ ప్రెసిడెంట్ మిచ్ హెన్రీ దార్శనిక నాయకత్వంలో, ఫాల్కనర్ యూనివర్సిటీ ప్రపంచవ్యాప్తంగా తన ఉనికిని చాటుకుంటోంది. భారతీయ విద్యార్థుల ప్రత్యేక అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా మంచి మార్పుతో కూడిన చదువును అందిస్తోంది. ఫాల్కనర్ యూనివర్సిటీ మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ మేనేజ్మెంట్ ఇన్ బిజినెస్ ఎనలిటిక్స్, మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ మేనేజ్మెంట్ ఇన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి కోర్సులను అతి తక్కువ ట్యూషన్ ఫీజులతో అందిస్తోంది. మొత్తం ఫీజు సుమారు 17,500 డాలర్లు కావడంతో.. ఇది భారతీయ విద్యార్థులకు అధునాతన వ్యాపార విద్యను మరింత అందుబాటులోకి తీసుకొస్తుంది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రెసిడెంట్ మిచ్ హెన్రీ మాట్లాడుతూ,అందుబాటులో ఉండే ఈ ఫీజుల ద్వారా నాణ్యమైన అంతర్జాతీయ విద్యతో పాటు, సాంస్కృాఎతిక వైవిధ్యం కూడా విద్యార్థులకు అందుతుందన్నారు.అలబామాలోని మాంట్గోమెరీ లో ఉన్న తన వైవిధ్యమైన విద్యా, సాంస్కృాఎతిక వాతావరణంలోకి అంతర్జాతీయ విద్యార్థులను ఫాల్కనర్ యూనివర్సిటీ ఆహ్వానిస్తోంది. 1942లో స్థాపించినప్పటి నుంచి శ్రేష్ఠతలకు కట్టుబడిన ఈ యూనివర్సిటీ.. సమగ్ర విద్యార్థి అభివృాఎద్ధి అనుభవాన్ని అందిస్తుంది.అంతర్జాతీయంగా విస్తరించడం కోసం ఫాల్కనర్ యూనివర్సిటీ హైదరాబాద్ లోని అంతర్జాతీయ భాగస్వామి అయిన యూనివర్సిటీ హబ్ తో ప్రత్యేక భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ముఖ్యంగా ఐటీ, వ్యాపార రంగాలలో విద్యార్థుల చేరికను క్రమ బద్ధీకరించడమే లక్ష్యంగా పెట్టుకుంది.హైదరాబాద్లోని తాజ్ వివాంత హోటల్లో స్పాట్ అడ్మిషన్లు




నిర్వహించనున్నట్లు ఫాల్కనర్ యూనివర్సిటీ ప్రకటించింది. ఈ యూనివర్సిటీలో అందించే వివిధ కోర్సుల గురించి తెలుసుకోవడానికి, అంకితభావం కలిగిన విశ్వవిద్యాలయ ప్రతినిధులను సంప్రదించడానికి విద్యార్థులకు ఈ కార్యక్రమం అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది.యూనివర్సిటీ హబ్ వ్యవస్థాపకుడు డాక్టర్ అనిల్ పల్లా ఫాల్కనర్ యూనివర్సిటీ ప్రవేశాల ప్రక్రియపై విశ్వాసం వ్యక్తం చేశారు,దాని వ్యాపార,విద్యా కోర్సుల విలువను ఆయన తెలియజేశారు.యూనివర్సిటీ హబ్ విద్యార్థులకు ఉచిత సేవలు అందించానికి కట్టుబడి ఉంది. వాటిలో ప్రమాణాల తో కూడిన పరీక్షలకు సాయం చేయడం, యూనివర్సిటీ ఎంపిక, వీసా ఇంటర్వ్యూకు సిద్ధం కావడం, అమెరికా వెళ్లడానికి ముందు కావల్సిన శిక్షణ అన్నీ అందిస్తారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఫాల్కనర్ యూనివర్సిటీ అందించే అంతర్జాతీయ కోర్సులు విద్యార్థులకు మరింత అందుబాటులోకి వస్తాయి.

## గీతమ్‌లో కృత్రిమ మేథపై కార్యశాల



హైదరాబాద్, మేజర్ న్యూస ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ సెర్చ్ లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'కృాఎత్రిము మేథ, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ రెండు రోజుల జాతీయ కార్యశాలను మార్చి 27-28 తేదీలలో నిర్వహించనున్నట్టు కన్వీనర్ ప్రొఫెసర్ మోతహర్ రెజా సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.

కృాఎత్రిమ మేథ,నేచురల్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎమ్ఎల్పీ), లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం) లో కీలకమైన భావనలు, వాటిని స్వయంగా వినియోగించే విధానంపై ఇందులో పాల్గొనేవారికి సమగ్ర అవగాహన కల్పించడం ఈ వర్క్ షాప్ లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు. కృాఎత్రిమ మేథ, ప్రాథమిక సూత్రాలు,సాంకేతికతలు, ఆధునిక సమాజంలో దాని ప్రాముఖ్యత, వివిధ రంగాలలో వాస్తవ-ప్రపంచ అనువర్తనాలపైలోతెన అనగాహన పొందుతారన్నారు. అంతిమంగా, కృాఎత్రిమ మేథ, ఎల్ఎల్ఎంలను వారి సంబంధిత రంగాలలో సమర్థంగా ప్రభావితం చేయడానికి, ఆవిష్కరణ,సమస్య-పరిష్కార ప్రయత్నాలకు దోహదపడేందుకు అవసరమైన నెవుణ్యాలు పొందే వీలుందని తెలిపారు.హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ సిబా, ఉద్దత, ఐఐటీ ఖరగ్పూర్ నుంచి ప్రొఫెసర్ అనిమేష్ ముఖర్జీ, జియో ప్లాట్ఫారమ్ ప్రిన్సిపల్ డేటా సెంటిస్ట్ డాక్టర్ ఆకాంక్ష కుమార్,ఐఐటీ హైదరాబాద్ నుంచి ప్రొఫెసర్ మానేంద్ర శంకర్ దేశార్కర్, ట్రిబుల్ ఐటీ హైదరాబాద్ నుంచి ప్రొఫెసర్ రాధిక మామిడి, గీతం నుంచి ప్రొఫెసర్ సయంతన్ నుండల్ ప్రధాన న వక్తలుగా పాల్గొంటారని తెలిపారు.కృాఎత్రిమ మేథ, డేటా సైన్స్ చదివే బీటెక్, ఎంటెక్, ఎమ్మెస్సీ విద్యార్థులు, విద్యావేత్తలు, పరిశోధక విద్యార్థుల కోసం ఈ కార్యశాలను రూపొందించామన్నారు.ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు ఈనెల 26 లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాల కోసం సమన్వయకర్తలు డాక్టర్ కె.కృాఎష్ణ 99080 85343, డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి 98493173340 (., గీతమకు డీఆర్డీవో పరిశోధనా ప్రాజెక్ట్గీతం స్కూల్ ఆఫ్ సెన్స్‌లోని రసాయన శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ కనక దుర్గా భాస్కర్ యనుజాలకు రక్షణ పరిశోధనా,అభివృాఎద్ధి సంస్థ (డీఆర్డీవో) నుంచి 42.90 లక్షల పరిశోధనా ప్రాజెక్టు మంజూరైంది. 'ఎన్- మిథైల్ ప్లాయ్- 5- వినెల్ టెట్రాజోల్ ఎనర్జిటిక్ బెండర్ కలిగిన ఆక్సిరేట్ యొక్క సింథటిక్ రూట్ అభివృాఎద్ధి' చేయడానికి ఈ గ్రాంటును కేటాయించినట్టు తెలియజేశారు.డీఆర్డీవో పరిశోధనా ప్రాజెక్టును సాధించిన డాక్టర్ భాస్కర్ ను గీతం ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద,సిద్ధవట్టం అభినందించి, గడువులోగా దానిని పూర్తిచేయమని సూచించినట్టు ఆ ప్రకటన లో పేర్కొన్నారు.



**IN THE COURT OF THE MACT CUM III ADDL. CHIEF JUDGE : CITY CIVIL COURTS : AT HYDERABAD**

M.V.O.P. N0. 291 of 2020

Between:

Smt. Noor Jahan & another ... Claimants

A. Srikanth & another ...Respondents/ Respondents

NOTICE

To

A.Srikanth, S/o. A. Vijay Kumar, R/o. H.No.23-1-629/1, Bibi Bazar, Moghulpura, Hyderabad. (Respondent No.1)

Please take notice that the above named claimant have filed the case against you for grant of compensa- tion on account of death of late Mohd. Mazher, in a motor vehicle ac- cident.

That the above case is posted to 04-04-2024 at 10.30 a.m., for your appearance. If you fail to attend before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absence, as per law.

(BY ORDER OF THE COURT )

**T. VISHWARUPA CHARY**

ADVOCATE

101, 1st Floor, Harikrishna Residency, No.11-10-1/A, Vijayapuri Colony, Road No.1, Kothapet, Hyderabad- 35.

## దేవేందర్‌గౌడ్‌కు రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మాజీ మంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్‌కు వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవేందర్‌గౌడ్ పుట్టిన రోజును పురస్కరించుకొని బిజెపి మాల్కాజ్‌గిరి అభ్యర్ది ఈటల రాజేందర్‌తో కలిసి వెళ్లిన వెంకటేశ్వర్‌రెడ్డి దేవేందర్‌గౌడ్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిలీ వెంకట్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సహజ బ్రహ్మ సూత్ర శివాలయ పూజలో పాల్గొన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఈ రోజు చేవెళ్ల నియోజకవర్గం లోని కౌకుంట్ల గ్రామ శివారులో గల ఈశ్వరుని బాయి దగ్గర ఉన్న సహజ బ్రహ్మ సూత్ర శివాలయ నూతన ఆలయ నిర్మాణ మరియు ప్రాణ ప్రతిష్టా కార్యక్రమానికి చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు బీజేపీ చేవెళ్ల ఇంచార్జ్ కే ఎస్ రత్నం గారు దర్శించుకొన్నారు.

గౌరవ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వందల సంవత్సరాల పురాతన దేవాలయాలను కాపాడుకోవాలని సూచించారు. సనాతన ధర్మ పరిరక్షణ బీజేపీ తోనే సాధ్యమౌతుందని ప్రతి ఒక్కరు గౌరవ నరేంద్ర మోడీ గారిని మూడవ సారి ప్రధాన మంత్రి గా చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కౌకుంట్ల బీజేపీ అధ్యక్షులు సారా శివకుమార్ తో పాటు ఆలయ ధర్మ కర్త పట్లోళ్ల లక్ష్మారెడ్డి మరియు కరణ్ జీ ఋషికేష్ గౌడ్,నాందేవ్ మాధవ్ గౌడ్ యాదగిరి, బొజ్జ సత్యనారాయణ, కౌకుంట్ల గ్రామస్థులు పాల్గొన్నారు.

# గిరిజన మైనర్ చిన్నారిపై లైంగిక దాడి అమానుషం

## పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి : బిజెపి చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:ఎల్బీనగర్ నియోజకవర్గం చంపపేట్ డివిజన్ పరిధిలో పవన్ పూరి కాలనీ నందు ఆదివారం సాయంత్రం ఒకే ఇంట్లో పక్క పోర్షన్ అద్దెకు ఉంటున్న శఫరుద్దీన్ కుమారుడు సాయిల్ 13 సంవత్సరాల స్థానిక ఓ ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. 3 సంవత్సరాల మైనర్ గిరిజన బాలికపై తాను కిరాయి కుంటున్న భవనంలోని మూడో అంతస్తుకు తీసుకువెళ్లి అత్యాచార ప్రయత్నానికి ఒడిగట్టాడు. చిన్నారి బోరున విలపిస్తూ తల్లికి జరిగిన విషయం వివరించటంతో వెంటనే స్పందించిన వారు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చెందిన పోలీసులు చిన్నారిని వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి లైంగిక దాడికి పాల్పడిన బాలుని రిమాండ్ కు తరలించారు.ఈ సందర్భంగా వంగ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అభం శుభం తెలవని మైనర్ గిరిజన చిన్నారిపై లైంగిక గాడికి పాల్పడిన ముస్లిం బాలుడు పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి ఆందోళన చేశారు. శాంతియుతంగా ఉన్న కాలనీలలో అన్ని మతస్తులకు స్థావారం కల్పించటం తోనే ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కిరాయికి వచ్చే వారి పూర్వపరాలను పూర్తిగా అవగాహన చేసుకున్న తర్వాతనే అద్దెకు ఇవ్వాలని ఆయన కాలనీవాసులను కోరారు. షాఫదీన్ కుమారుడు గత నాలుగు నెలల క్రితం కూడా మరో వర్గానికి చెందిన పదిమంది యువకులతో కలిసి ఓ బాలుడిపై దాడి చేశాడని.. నేర ప్రవృత్తి కలిగిన అతిథిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పవన్ పూరి కాలనీ వాసులు మాధవరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నర్సిరెడ్డి, రమేష్, రమణ, చంద్రారెడ్డి, భూపతిరెడ్డి, రాఘవేంద్రరావు, మహిళా నాయకురాలు రాధిక, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, గూడూరు అవినాష్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, వీరారెడ్డి, రాంపురం శ్రీనివాస్, బండారి నవీన్, శ్రీధర్ గౌడ్, సాయి ప్రసాద్, శ్రీకాంత్, అంజి, జి.ఎస్.కే సాయి, కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉంటా.. బాధ్యతతో పనిచేస్తా,

## మల్ రెడ్డి రాంరెడ్డి



హైదరాబాద్,(చైతన్యపురి) మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా మల్ రెడ్డి రామ్ రెడ్డి నియమితులైన సందర్భంగా,ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని చైతన్యపురి డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో అభిమానులు చేరుకొని ఘనంగా సత్కరించారు. బొకేలు శాలువాలతో పలువురు ప్రముఖులు రామ్ రెడ్డిని అభినందించారు. అనంతరం రామ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు .రాష్ట్ర రోడ్డు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తానని తెలిపారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా తనను సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మంజుల రెడ్డి, వేణు యాదవ్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గజ్జి శ్రీనివాస్ యాదవ్, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జయమ్మ, జయపాల్ రెడ్డి,సుజాత రెడ్డి, అరుణ్, భాను, శరత్ రెడ్డి, సంజీవరెడ్డి, భాస్కర్ చారి, వెంకటేష్, గోవర్ధన్, రవి, నారాయణ, స్వామి, సౌమ్య రెడ్డి, సప్న, భాస్కర్,జానీ పాపా,షఫీ,ఖలీల్, కృష్ణారెడ్డి, విజయ్, శీను, భరత్ రెడ్డి, చందు, శాంతప్ప, బీర బాలకృష్ణ,అరవింద్, ప్రేమ్ నాయక్, నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారం, భూకబ్జాల కోసం పార్టీ మారిన కార్పోరేటర్‌కు మేయర్ పదవా

## • కార్పోరేటర్ కారింగుల నీహారిక, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్ • కార్పోరేషన్ కార్యలయం గేట్ వద్ద నిరహర దీక్ష చేపట్టిన కార్పోరేటర్, మాజీ సర్పంచ్

జవహర్‌నగర్ , మేజర్‌న్యూస్ః అధికారం, భూకబ్జాల కోసం పార్టీ మారిన కార్పోరేటర్‌కు మేయర్ పదవి ఎలా ఇస్తారని 28వ డివిజన్ కాంగ్రెస్ కార్పోరేటర్ కారింగుల నిహరిక, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులను ప్రశ్నించారు. సోమవారం మున్సిపల్ కార్పోరేషన్ కార్యలయం ప్రధాన గేట్ వద్ద నేలపై బైటాయించి నిరహర దీక్ష చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పని చేసి ఓడించేలా చేసిన బీఆర్‌ఎస్ కార్పోరేటర్లు తమ భూములు, ఆస్థులు కాపాడుకోవడానికే కాంగ్రెస్ గూటికి చేరారని అలాంటి వారికి పదవులు ఎలా కట్టబెడతారని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. పార్టీ కోసం నిజాయితీగా పని చేసిన వారికి తగిన గుర్తింపు ఇవ్వకుండా, స్వలాభాల కోసం ,భూకబ్జాలు చేస్తూ ఎక్కడ అధికారం ఉంటే అటువైపు వెళ్లే నాయకులను కాంగ్రెస్ పార్టీలో ఎలా చేర్చుకున్నారో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ అంబేద్కర్, జగ్జీవన్‌రాం విగ్రహల వద్ద నిరహర దీక్ష కొనసాగించారు. పార్టీ కార్పోరేటర్, మాజీ సర్పంచ్ నిరహర దీక్ష చేస్తున్నారని సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, సీనియరర్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌లు విచ్చేసి జరిగిన విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని, పార్టీలో తమకు సముచిత స్థానం



ఉంటుందని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పరిమితులను పక్కనపెట్టి సెట్ బ్యాక్‌లు లేని నిర్మాణం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలోని ఫ్లై ఓవర్ పక్కనే పరిమితులను పక్కన పెట్టి నిర్మాణం కొనసాగిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. అనుమతులున్న సెట్ బ్యాక్‌లు మాత్రం లేవు. దాని పక్కనే నిర్మిస్తున్న నిర్మాణానికి సెట్ బ్యాక్ వదిలి నిర్మాణం కొనసాగిస్తే పక్కన నిర్మిస్తున్న నిర్మాణం మాత్రం ఎటువంటి సెట్ బ్యాక్ మాత్రం లేవు అని స్థానికులు అంటున్నారు. జి+2 పరిమితులున్న పార్కింగ్ కూడా వదలకుండా నిర్మిస్తున్నారని స్థానికులు చెపుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు సెట్ బ్యాక్ పార్కింగ్ వదలకుండా నిర్మిస్తున్న నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలతో

# సృజనాత్మక శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుంది

### తల్లూరి సతీష్

హైదరాబాద్, మేజర్ న్యూస్: సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం విద్యార్థుల్లో పెంపొందడానికి సైన్స్ ఎక్స్ పో లు ఎంతగానో ఉపయోగపడతాయని సోమవారం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ కేశవపురి బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఎక్స్ పో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏజీఎం తల్లూరి సతీష్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారి యొక్క మేధస్సుకు పదును పెట్టి వారిలో శాస్త్రీయ ఆలోచన పెంపొందించేందుకు ఎక్స్ పో లు ఎంతగానో ప్రభావితం చేస్తాయన్నారు అంతేకాకుండా నూతన ఆవిష్కరణలకి విద్యార్థి దశలోనే బీజం పడుతుందని తెలిపారు కేశవపూరి బ్రాంచ్ లో విద్యార్థులు ఉపాధ్యాయులు విశేషమైన కృషి చేస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు కూడా పాల్గొని తమ పిల్లలు ఈ విద్యాసంస్థలో చదవడం వల్ల వారికి నూతన ప్రాజెక్టులు ఎలా ఆవిష్కరణ చేయాలో చెప్తూ వారికి శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించే విధంగా యాజమాన్యం ప్రణాళికలు రూపొందించడం చాలా సంతోషమని అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఎక్స్ పో లో కవి సమ్మేళనం, జీవశాస్త్ర లైవ్ ప్రాజెక్టు,



కూచిపూడి నృత్య ప్రదర్శన, భౌతిక రసాయన శాస్త్ర ప్రాజెక్టులు అందర్నీ ఆకర్షించాయి ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, డీన్ ఆలీ ,జోనల్, ఇన్చార్జులు జితేందర్, రఘు వంశి, కోఆర్డినేటర్ పుల్లారావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా, యాలాల్ ఎంపీపీ; నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ బిజెపి అధ్యక్షుడు మరియు కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి, చేవెళ్ల బిజెపి అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపిలో ఈ రోజు చేరారు.

# సగర మహిళా సంక్షేమ భవనానికి సహకరిస్తా

### - సగర మహిళల జీవితాల్లో ఆర్థిక స్వావలంబనతో వెలుగులు నింపుతాం - 50 కుట్టుమిషన్లు ఇప్పించి సగర మహిళాభివృద్ధికి కృషి చేస్తా - శేరి లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



జగద్గిరిగుట్ట, మేజర్ న్యూస్:సగర మహిళా సంక్షేమ భవనానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సగర మహిళల ఆర్థిక స్వాలంబన కోసం 50 కుట్టుమిషన్లు ఇప్పించి వారి జీవితాలలో వెలుగులు నింపుతామని శేర్లింగంపల్లి శాసనసభ్యులు గాంధీ పేర్కొన్నారు. జగద్గిరిగుట్ట షిరిడీ హిల్స్ లో జరిగిన సగర ఉప్పర మహిళా సంఘం సగర ఉప్పర యువజన సంఘం జగద్గిరిగుట్ట వారి ఆధ్వర్యంలో జరిగిన 25 సంవత్సరాల రజతోత్సవ వేడుకలలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి ఎమ్మెల్యేఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సగర మహిళా సంఘం యువజన సంఘం రజతోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, అభినందనలు తెలియజేశారు.

సగర మహిళల విజ్ఞప్తి మేరకు ఇక్కడ ఉన్న ఈ స్థలంలో ఒక కిరిబే షడ్ తో పాటు సగర మహిళలు ఆర్థికంగా ఎదగడానికి వాళ్ల కుటుంబాలకు ఆసరాగా నిలబడడానికి వాళ్ల కాళ్లపై నిలబడడానికి ఆర్థిక స్వాలంభన కొరకై నా వంతు కృషి గా త్వరలోనే 50 కుట్టుమిషన్లు ఇప్పించి వారి జీవితాలలో వెలుగులు నింపుతాం అని అన్నారు. మహిళ సాధికారికథకు కృషి చేస్తానని, సగరులు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సగరులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు , తెలంగాణ సగర ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మారుతి సాగర్ తెలంగాణ సగర ఉప్పర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ మరియు స్థానిక సగర సంఘం అధ్యక్షులు ఏ.కొండయ్య సాగర్ ప్రధాన కార్యదర్శి ఏ.శ్రీనివాస్ సాగర్ మహిళా సంఘం అధ్యక్షురాలు కుసుమసాగర్, ప్రధాన కార్యదర్శి ఆర్ డి శాంత సాగర్, కోశాధికారి సిహెచ్ జ్యోతి సాగర్ యువజన సంఘం అధ్యక్షులు మోడల మురళి సాగర్ ప్రధాన కార్యదర్శి చిలకా శేఖర్ సాగర్, కోశాధికారి సంపత్ సాగర్, స్టీరింగ్ కమిటీ వైస్ చైర్మన్ మోడల్ రాములు సాగర్, గ్రేట్ తెలంగాణ బిసి అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బంగారు నరసింహ సాగర్, హైదరాబాద్ సగర ఉప్పర సంఘం అధ్యక్షులు మోడల్ రవి సాగర్ యాదాద్రి నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు కేపీ రాములు సాగర్ తెలంగాణ సగర ఉప్పర సంఘం గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సాగర్ నేషనల్ సాల్ట్ మేకర్ ఉపాధ్యక్షులు మందడి ఉదయ సాగర్ తెలంగాణ స్టేట్ యువజన సంఘం అధ్యక్షులు మరక సురేష్ సాగర్ ప్రధాన కార్యదర్శి మహేందర్ సాగర్ బ్రాంచీ సగర ఉప్పర మహిళా సంఘం గౌరవ సలహాదారులు మహిళా సంఘం సభ్యురాలు యువజన సంఘం గౌరవ సలహాదారులు కార్యవర్గ సభ్యులు ప్రాంతీయ సాగర సంగం శ్రీరింగ్ కమిటీ సభ్యులు గౌరవ సలహాదారులు సగర కుటుంబ సర్వ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో కొండా దంపతులు



హైదరాబాద్, మేజర్ న్యూస్: శంషాబాద్ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయ కళ్యాణోత్సవంలో పాల్గొన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి దంపతులు. ఈరోజు శంషాబాద్ మండలంలోని రామానుజపూర్ గ్రామం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవం నిర్వహించబడింది. ఇందులో ముఖ్యఅతిథిగా బిజెపి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి అయిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు ఆయన సతీమణి సంగీతా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానంలో హోమం నిర్వహించబడింది ఆ హోమంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. వేద పండితులచే ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన ప్రస్తుత కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రేమ్ రాజ్, కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్, సర్పంచ్ కొప్పాల నరసమ్మ వారి కుమారుడు ప్రకాష్ వీరితో పాటు బిజెపి నాయకులు ప్రవీణ్, సాయి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పని చేద్దాం: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి అన్నారు. సోమవారం శ్రీనగర్ కాలనీలోని సబితా ఇంద్రారెడ్డి నివాసంలో రంగారెడ్డి,వికారాబాద్ జిల్లాల ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం సన్నాహాక సమావేశం ఈనెల 24వ తేదీన ఉదయం 10 గంటలకు మీర్పేట్ లోని ఎస్ వై ఆర్ గార్డెన్స్ లో కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్ లు, మాజీ జెడ్పీ చైర్మన్ లు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ లు, అన్ని డివిజన్ ల అధ్యక్షులు, నాయకులు కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.సమావేశంలో ఎమ్మెల్యేలు అరికెపుడి గాంధీ ,ప్రకాష్ గౌడ్ ,కాలే యాదయ్య ,ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి , యెగ్గే మల్లేశం ,దయనంద్ గుప్తా ,మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్ ,మహేశ్వర్ రెడ్డి ,డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి , యువ నాయకులు కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





హస్తినాపురం డివిజన్ హనుమాన్ నగర్ కాలనీ సెక్రటరీ ఉప్పల బాలకిషోర్ తన గృహంలో సోమవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మాజీ వార్డ్ కమిటీ సభ్యులు మొహమ్మద్ సయ్యద్ పాషా ,షేక్ షాకీర్ ,ఎండి రహీం ,షేక్ వహీద్, ఎండి జహంగీర్, ఎండి అలీమ్ ,గంధం శీను, విజయ్ తదితరులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్

## శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి వారిచే ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### - సాంప్రదాయ నృత్యాలు, దాండియాతో మహిళల సందడి - ఆటల, పాటల పోటీలు - విజేతలకు బహుమతుల ప్రధానం





వనస్థలిపురం,మేజర్న్యూస్ః శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జనప్రియ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు పాల్గొని సంప్రదాయ నృత్యాలు, దాండియా ఆటలతో తమ లోని ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకలకు మాజీ కౌన్సిలర్, సీనియర్ నాయకురాలు ఈశ్వరమ్మ యాదవ్, కార్పోరేటర్ ఆర్ వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి క్రిష్ణవేణి,, డా. ప్రమీల, న్యాయవాది విజయలక్ష్మి, సుశ్రుత, విజయలక్ష్మి హాజరై నేటి సమాజంలో మహిళల ఔన్నత్యం గురించి వివరించారు. ఈ సందర్భంగా శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి అధ్యక్షురాలు పి. జ్యోతిసాయి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉచిత వైద్య శిబిరాలు, వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మార్పు కోసం సృజనాత్మకంగా ఆలోచించాలి, మెరుగైన సమాజం కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీయడానికి మహిళా దినోత్సవ వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి ఆధ్వర్యంలో అనేక సాంఘిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖులు, పెద్దలను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి అధ్యక్షురాలు పి. జ్యోతి సాయి, ఉపాధ్యక్షులు కె. రమ, పి. రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శి డి. పద్మావతి, జాయింట్ సెక్రటరీ యం. మమత, కోశాధికారి కె. భాగ్యలక్ష్మి, స్పోర్ట్స్ ఆర్గనైజర్స్ పి. విజయలక్ష్మి, సత్యవతి, కల్చరల్ సెక్రటరీలు పి. రమ, యం. పద్మావతి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## భాష్యం క్రీడోత్సవాలలో వనస్థలిపురం బ్రాంచ్ విద్యార్థుల మొదటి స్థానం

### అభినందించిన జోనల్ ఇన్‌చార్జ్ అంకమరావు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃభాష్యం విద్యా సంస్థల వారి ఆద్వర్యంలో ఆదివారం క్రీడోత్సవాలు ఘనంగా నిర్వహించారు. క్రీడోత్సవాలలో భాగంగా భాష్యం విద్యా సంస్థల జోన్ - 3 అన్ని బ్రాంచ్‌లలో విద్యార్థులు తమ క్రీడా స్ఫూర్తిని కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు భారీ పరేడ్‌ను నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో భాష్యం వనస్థలిపురం బ్రాంచ్ విద్యార్థినీ, విద్యార్థులు మొదటి స్థానాలను గెలుచుకున్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జోనల్ ఇన్‌చార్జ్ అంకమరావు పథకాలు, బహుమతులను అందజేశారు. విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు క్రీడలలో కూడా రాణించి తమ ప్రతిభను కనబరచాలని ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి అంకమరావు తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించే విధంగా భాష్యంలో తగిన శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని భాష్యం బ్రాంచీలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఎన్నికల ప్రచార సభలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలి

## రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల అధికారి, సీపీ సూచన



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి)ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాల కోసం ముందస్తుగానే దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాల్సి ఉంటుందని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సూచించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం కమాండ్ కంట్రోల్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం కమిషనర్, సీపీ లు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగే లా రాజకీయ పార్టీ ల తరవున కృాఎషి చేయాలనీ అదే విధంగా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని అన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు, అభ్యర్థులకు ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు ఇస్తామని, అయితే కనీసం 48 గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, మాన్యువల్ గా అనుమతులు ఇవ్వమని అన్నారు. రాత్ర 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలు లేదని అన్నారు. మతం, కులం, ప్రాంతీయ అంశాలను ప్రస్తావిస్తూ విద్వేషాలు చెలరేగేలా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ స్పష్టం చేశారు. ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో, ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి, సర్వేలెన్స్ ఫ్లయింగ్ స్క్వాడ్ బృాఎందాలను, వీడియో సర్వేలెన్స్ బృాఎందాలను, ఎం.సీ.ఎం.సి కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పై ఫిర్యాదులను 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-2999 కు సూచించారు. 24 గంటలపాటు పని చేస్తాయని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, తొలగించేందుకు చర్యలు తీసుకున్నట్లు అన్నారు. కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా పబ్లిషర్ పేరు ఎన్ని ప్రతులు ప్రింట్ చేశారో అట్టి కరపత్రంలో ముద్రించాలని లేని పక్షంలో ప్రింటింగ్ ప్రెస్ పై చర్యలు తీసుకుంటామని ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాటించాల్సి ఉంటుందన్నారు. అలాగే ఎన్నికల ప్రచార ప్రకటనలు, కరపత్రాలు ముద్రించే అంశాలు, ఇతర ప్రచార అంశాలకు సంబంధించి తప్పనిసరిగా ఎం.సీ.ఎం.సీ ద్వారా ముందస్తుగానే అనుమతి తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ని ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, దీనిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన రేట్ చార్ట్ ప్రకారం ఎన్నికల వ్యయాన్ని లెక్కించడం జరుగుతుందన్నారు. సువిధ ద్వారా అనుమతులు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా అనుమతులు ఇస్తారని సూచించారు. ఫారం 7, 8 క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్ మార్చి 23 వరకు తీసుకుంటామని ఫారం 6 మాత్రం చివరి నామినేషన్ 10 రోజుల ముందు వరకు తీసుకుంటామని అన్నారు.పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... కుల, మతాల ప్రాతిపదికన ఓట్లు అడగరాదన్నారు. రెచ్చగొట్టే విధంగా మాట్లాడ రాదని,వ్యక్తిగత దూషణలు,అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఓటర్లను తప్పు దోవ పట్టించే విధంగా సమాచారం ఇవ్వడం/వ్యవహరించడం,మహిళల గౌరవానికి భంగం కలిగించే విధంగా మాట్లాడటం, గురుద్వారా, మసీదులు, చర్చిలు, దేవాలయాలు ఎన్నికల ప్రచారానికి వినియోగించుకోవడం, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, తదితరాలు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఉల్లంఘన గా పరిగణించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రభుత్వ వాహనాలు వాడ రాదని, ఓటర్లను తరలిం చరాదని తెలిపారు.పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల లోపు పొలిటికల్ పార్టీల బూత్ లు ఉండరాదని తెలిపారు. లైసెన్స్ వెపన్స్ ఉంటే డిపాజిట్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, అడిషనల్ సి పి విక్రమ్ సింగ్ మాన్, ఈ వి డి ఎం ప్రకాష్ రెడ్డి, ఎన్నికల విభాగం అడిషనల్ కమిషనర్ అలివేలు మంగ తయారు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎం.ఎం.ఐ నుండి కార్వాన్ శాసన సభ్యులుకౌసర్ మోయినుద్దీన్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు జి.నిరంజన్, పి.రాజేష్ కుమార్, వాజిద్ హుస్సేన్, బిజెపి పార్టీ ప్రతినిధులు కొల్లూరి పవన్ కుమార్, వి.ఎస్.భరద్వాజ్, సి.పి.ఎం పార్టీ ప్రతినిధి శ్రీనివాస్రావు, టి.ఆర్.ఎస్ పార్టీ ప్రతినిదులు కె.కృాఎష్ణదాస్, ఎన్.విజయ్ కుమార్, బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి కె.నందీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలి.

### మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కోర్టు సబార్డినేటర్ పోస్టుల బాధితుల సంఘం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జిల్లా కోర్టులో ఆఫీస్ సబార్డినేట్ పోస్టులకు అన్ని పరీక్షలు నిర్వహించి నాన్ లోకల్ పేరిట తమకు అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వకుండా వేధిస్తున్న నిర్వాహక కమిటీపై చర్యలు తీసుకోవాలని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కోర్ట్ ఆఫీస్ సబార్డినేటర్ పోస్టుల బాధితుల సంఘం నేతలు డిమాండ్ చేశారు. సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు కత్తి రమేష్, అనురాధ ,వనజ, బాబురావు ,కవిత లు మాట్లాడారు. 92 పోస్టులకు గాను 81 మందిని సెలక్షన్ లిస్ట్ లో ప్రకటించి , 63 మందికి మాత్రమే జనవరి 12న అపాయింట్మెంట్ ఆర్డర్ ఇచ్చారని తెలిపారు. తమను నాన్ లోకల్ పేరిట 18 మందికి చివరి క్షణంలో అపాయింట్మెంట్ ఆర్డర్లు ఆపేశారని ఆవేదన చెందారు. గత 16 నెలలుగా తాము ఈ పోస్టులకు సంబంధించిన అన్ని పరీక్షలను ఎదుర్కొన్న తర్వాత ప్రస్తుతం తమను నాన్ లోకల్ అని ఉద్యోగాలు ఇవ్వకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని వాపోయారు. దీనిపై నిర్వాహ కమిటీని ప్రశ్నిస్తే హైకోర్టుకి వెళ్ళమంటూ, హైకోర్టు వారిని కలిస్తే జిల్లా కోర్టుకు వెళ్ళండి అని గత కొంతకాలంగా వేధిస్తున్నారని అన్నారు. పోస్ట్ కు 1:3 నిష్పత్తిలో పిలవాల్సింది పోయి, తమ ఇష్టానుసారము పిలిచి ప్రస్తుతం నాన్ లోకల్ అంటూ తమకు మొండి చేయి చూపడం అవమానకరంగా భావిస్తున్నామని అన్నారు. 2019 నోటిఫికేషన్ లో కూడా కరీంనగర్ జిల్లాలో ఇలానే గందరగోళానికి గురిచేసి నిరుద్యోగులను మోసం చేశారని గుర్తు చేశారు. కావున ఈ నియామకాలపై ఉన్నత స్థాయి కమిటీని వేసి నిజనిర్ధారణ చేయాలని డిమాండ్ చేశారు. తమకు ప్రభుత్వం న్యాయం చేయకుంటే రానున్న రోజుల్లో ఇందిరాపార్క్ వద్ద నిరసన దీక్ష చేపడతామని హెచ్చరించారు.

# ఈ సాహిత్యంలో మేమెక్కడ ?

## కవయిత్రి , రచయిత్రి జూపాక సుభద్ర ప్రశ్న



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఆర్థికంగా, సామాజికంగా అట్టడుగున కునారిల్లుతున్న జీవితాన్ని ముఖ్యంగా స్త్రీల జీవితాన్ని గురించి నేను చదివిన పుస్తకాల్లో ఎక్కడా లేకపోవడమే నన్ను తర్వాతి కాలంలో కవయిత్రిగా, రచయితగ్రా చేసిందని ప్రముఖ కవయిత్రి,రచయిత్రి జూపాక సుభద్ర అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న 'నేను నా రచనలు'కార్యక్రమంలో సోమవారం డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో జూపాక సుభద్ర ప్రసంగించారు. 11వ సంతానంగా జన్మించిన తాను చదువుకోడానికి వీలు లేని పరిస్థితులను ఎదురొడ్డి, బాల్యవివాహాన్ని తప్పించుకొని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్లో చేరానని, అక్కడ ఎన్నో అవాంతరాలు కాళ్లకు అడ్డం పడ్డా అస్తిత్వ వాద సాహిత్య అధ్యయనం మునుముందుకు నడిపించిందని సుభద్ర తెలిపారు. మాదిగ స్త్రీలు, వారిని ఆశ్రయించి జీవించే డక్కలి స్త్రీల భాష, సామాజిక ఆర్థిక స్థితిగతులు సాంస్కృాఎతిక అస్తిత్వం ,వారి సమస్యలు చిత్రిస్తూ కథలు, కవిత్వం రాశానని చెప్పారు. దళిత కవయిత్రిగా, రచయితగ్రా, విమర్శకురాలిగా, వక్తగా తగిన గుర్తింపు లభించిందని అన్నారు. సచివాలయంలో ఉన్నతాధికారిణిగా పదవీ విరమణ చేసినా సాహిత్య రంగంలో అట్టడుగు వర్గాల సమస్యలు కథావస్తులుగా రచనలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ సాహిత్యంలో బడుగు వర్గాల గొంతు వినిపించిన జూపాక సుభద్ర అభినందనీయురాలన్నారు. ఎన్నో కష్టాలు పడుతూ ఉన్నత స్థితికి చేరడం వెనుక ఆమె కృాఎషి ఆదర్శప్రాయం అన్నారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతోపన్యాసం చేశారు. కోశాధికారి మంత్రి రామారావు, ప్రాచ్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సిల్మా నాయక్ పాల్గొన్నారు.

# నిరుపేద చిన్నారుల జీవితాలలో మార్పే లక్ష్యంగా యశోద ఫౌండేషన్ మస్తీ' ఆవిష్కరణ

హైదరాబాద్, మార్చి 2024: నిరుపేద చిన్నారుల్ జీవితాలలో మార్పే లక్ష్యంగా యశోద ఫౌండేషన్ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మస్తీ'ని బంజారాహిల్స్ లో రాష్ట్ర పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో పోలీస్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి, ఎమర్జింగ్ టెక్నాలజీస్ డైరెక్టర్, ఐటీ కమ్యూనికేషన్స్ డిపార్ట్మెంట్ తెలంగాణా స్టార్ట్ అప్ తెలంగాణా ఓఎస్డీ ఎల్ రమాదేవి శనివారం లాంచనంగా ప్రారంభించారు. ఎం ఏ ఎస్ టీ ఐ అనగా మ్యూజిక్, ఆర్ట్స్, సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్(సంగీతం, కళలు, సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్) అని అర్థం. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఎఫ్టీసీసీఐ ప్రెసిడెంట్ మీలా జయదేవ్, ఫిక్కీ ఎఫ్ఎల్వో చైర్పర్సన్ రీతు షా, ఆడియో ఇంజనీర్ సాజిదా ఖాన్, సీసీఎంబీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సోమదత్తా కారక్, బచ్పన్ బచావో ఆందోళన్కు లీగల్ కన్సల్టెంట్ శ్రీహర్షిత చడా, ఫుడ్4థాట్ సహ వ్యవస్థాపకుడు షెఫాలీ రావుహాజరయ్యారు.



# హైదరాబాద్‌లో ఈనెల 30, 31 తేదీలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్‌పై కాన్ఫరెన్స్




హైదరాబాద్, మార్చి 2024: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ పై భారతదేశంలో అతిపెద్ద కాన్ఫరెన్స్ ఏఐ డేస్ 2024 హైదరాబాద్‌లో ఈనెల 30, 31వ తేదీలలో నిర్వహించనున్నట్లు స్వేచ్ఛా వ్యవస్థాపకుడు వై కిరణ్ చంద్ర తెలిపారు. గచ్చిబౌలిలోని స్వేచ్ఛా తెలంగాణ, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు జేఎన్‌టీయూ హైదరాబాద్ వేదిక కానుందన్నారు. ఈ సదస్సులో రెండు వేల మందికి పైగా ఐటీ నిపుణులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, విద్యార్థులు హాజరుకానున్నారని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా గల 70 కి పైగా స్పీకర్లు పాల్గొంటారన్నారు. ఈ సదస్సుతో హైదరాబాద్ ఏఐ రాజధానిగా మారేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. 'ఏఐ4సొసైటీ'నినాదంగా స్వేచ్ఛా భాగస్వాములతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తోందని చెప్పారు. ఏఐ డేస్ వివిధ రంగాలకు చెందిన నిపుణులను ఒకచోటకు చేరుస్తుందన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, హెల్త్‌కేర్, అగ్రిటెక్, ఫిన్‌టెక్, సెమీ కండక్టర్స్, ఎడ్యుటెక్, వివిధ స్టార్టప్‌లు - సమాజ శ్రేయస్సు కోసం ఏఐని నిర్మించడంలో ముందుకు సాగే మార్గం కోసం గూగుల్,ఫేస్‌బుక్ (మెటా) మైక్రోసాఫ్ట్, క్వాల్కామ్, మైక్రాన్, ఓజోనెటెల్, టెక్ వేదిక, డిజీక్వాన్టా,ఆర్కా మీడియా వర్క్స్ వంటి ఇతర సంస్థల స్పీకర్‌లు ఈ చర్చల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐ పాలన, విధానపరమైన అంశాలపై చర్చలు జరుగుతాయని చెప్పారు.



కాప్రా, మేజర్ న్యూస్.. ఉమ్మడి ఆంధ్రపదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ, రాష్ట్ర హోం,,రెవిన్యూ శాఖ మాజీ మంత్రి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తూళ్ల దేవేందర్ గౌడ్ జన్మదినం సందర్భంగా తెలంగాణ తెలుగు దేశం పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియెజకవర్గ ఉపాధ్యాక్షులు రాములు యాదవ్ , నీరుకోండు సుతీష్ బాబులు తూళ్ల దేవేందర్ గౌడ్ ను శాలువతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాంక్షంకాలు తెలిపారు.

# డాక్టర్ అంజి రెడ్డి స్మారక ఉపన్యాసన్ని, నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ జాక్ డబ్ల్యూ స్జోస్టాక్ అందించారు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ ('డా. రెడ్డీస్') ఇటీవలే డాక్టర్ అంజి రెడ్డి మెమోరియల్ లెక్చర్ రెండవ ఎడిషన్ను నిర్వహించిందని, డాక్టర్ అంజి రెడ్డి స్మారక ఉపన్యాసన్ని, నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ జాక్ డబ్ల్యూ. స్జోస్టాక్ అందించారు. హైదరాబాద్లోని డాక్టర్ రెడ్డీస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ (డిఆర్ఐఎల్ఎస్)లో కొత్తగా ఏర్పాటు చేసిన సెంటర్ ఫర్ రేర్ డిసీజ్ మోడల్స్ (సిఆర్డిఎం) ప్రాముఖ్యతను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీనిని శాస్త్రవేత్త, వ్యవస్థాపకుడు పరోపకారి డా.కె. అంజి రెడ్డి, ఆయన మరణించి పదకొండవ వార్షికోత్సవం సందర్భంగా గుర్తు చేశారు.'సైన్స్, సొసైటీ సస్టైనబిలిటీ' ప్రధానాంశం తో, అతని జీవితం, వారసత్వం యొక్క ఈ కీలక స్తంభాలను సూచించడానికి 2023లో డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్, డాక్టర్ రెడ్డీస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ద్వారా లెక్చర్ సిరీస్ ప్రారంభించబడింది. ఈ సంవత్సరం, డాక్టర్ అంజి రెడ్డి మెమోరియల్ లెక్చర్ను నోబెల్ గ్రహీత (ఫిజియాలజీ,మెడిసిన్, 2009), ప్రొఫెసర్ జాక్ డబ్ల్యు. స్జోస్టాక్ 'అర్ఎన్ఎ అండ్ ది ఆరిజిన్ ఆఫ్ లైఫ్'పై అందించారు.డాక్టర్ అంజి రెడ్డికి సైన్స్ పట్ల ఉన్న అభిరుచి, సామాజిక ప్రభావం కోసం దానిని వ్యాపారంతో మిళితం చేసే సామర్థ్యం పట్ల తన అభిమానాన్ని వ్యక్తం చేస్తూ.. ప్రొఫెసర్ స్జోస్టాక్ ప్రారంభించారు.అరుదైన వ్యాధులను నయం చేసుకోవడానికి,చికిత్సల కోసం సంభావ్య విధానాలను అన్వేషించడానికి పరిశోధన నమూనాలను అభివృఎద్ధి చేయడానికి అకాడెమియా,క్లినిక్లు,పరిశ్రమలను కలిసి తీసుకురావాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఆర్అన్ఏ అండ్ ది ఆరిజిన్ ఆఫ్ లైఫ్' పేరుతో తన ఉపన్యాసంలో, ప్రొఫెసర్ స్జోస్టాక్ సార్స్-కోవిడ్-2 వైరస్లో కనిపించే విలన్గా ఆర్అన్ఏ అణువు యొక్క ద్వంద్వ పాత్రను ఎం ఆర్అన్ఏ, వ్యాక్సిన్లో కనిపించే విధంగా రక్షకునిగా హైలైట్ చేశారు. భూమిపై రసాయనం నుండి జీవపరిణా మానికి దాని ప్రారంభ రోజులలో పరివర్తనపై తన ల్యాబ్ యొక్క ప్రస్తుత పరిశోధనను పై మరింత చర్చించాడు.మోనోమర్ల స్వభావాన్ని గుర్తించడం స్వీయ-ప్రతిరూపణ సామర్థ్యాలను పొందడం వంటి ఊహాజనిత పరిణామ ప్రక్రియ యొక్క ప్రతి దశను అధ్యయనం చేయడం,ఆదిమ జీవితం యొక్క ఆవిర్భావానికి దారితీసిందని తెలిపారు.

# అమరుడు దొడ్డి కొమరయ్య చరిత్ర ముందు తరాలకి తెలియాల్సిన అవసరం ఉంది

## దొడ్డి కొమరయ్య మనవడు దొడ్డి చంద్రం వెల్లడి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బొగ్గులకుంట లోని బిసి సి ఇ భవనంలో సోమవారం దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ 33 జిల్లాల జిల్లా కమిటీల మీటింగ్ ఏర్పాటు చేశారు. దొడ్డి కొమరయ్య సినిమా డైరెక్టర్ ఎం సేనాపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య మనవడు దొడ్డి చంద్రం హాజరై మాట్లాడారు . దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణం కోసం దర్శకుడు సేనాపతి తెలంగాణలో ఉన్న 33 జిల్లాలు తిరుగుతూ ప్రతి జిల్లాలోని కుల సంఘ నాయకులకు సినిమా నిర్మాణం గురించి వివరించడం గొప్ప విషయం అన్నారు. సినిమా నిర్మాణం కోసం సబండవర్గాలతో జిల్లా కమిటీలు వేస్తూ, అందరిని భాగస్వామ్యం చేయడం చాలా గొప్ప ప్రయత్నమనీ అన్నారు. ప్రపంచ సినీ చరిత్రలో ఏ దర్శకుడు కూడా ఈన్ని వర్గాల ప్రజల తో సినిమా తీయలేదనీ చెప్పారు. గతంలో దొడ్డి కొమరయ్య చరిత్రను కావాలనే కొందరు బయటికి రాకుండా అడ్డుకుంటున్నారని... ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో ఉన్న అన్ని వర్గాల ప్రజల ద్వారా ఈ సినిమాను నిర్మించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది అని తెలిపారు. దొడ్డి కొమరయ్య కోరుకున్న సమ సమాజ స్థాపనకై ప్రతి ఒక్కరు పోరాడాలని అన్నారు. ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న తెలంగాణలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు తాను మనస్ఫూర్తిగా కృఎతజ్ఞతలు తెలియజేస్తున్న ట్లు వెల్లడించారు. చిత్ర దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ... 8 నెలలుగా 33 వారాలు, 250 రోజులుపాటు 15 వేల కిలోమీటర్లు తిరిగి ఇప్పటివరకు తెలంగాణలో ఉన్న 33 జిల్లాలలోని ప్రజల చేత జిల్లా కమిటీలు వేశాను అని అన్నారు. జిల్లా కమిటీలు వెయ్యడం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృఎతజ్ఞతలు తెలియజేశారు.. దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా ఈ సినిమా షూటింగ్ ను వచ్చేనెల 3 తేదీన జనగామ జిల్లా దేవరుప్పల మండలం కడివెండి గ్రామంలో తెలంగాణలో ఉన్న 150 కులాల



రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో దొడ్డి కొమరయ్య సినిమా షూటింగనీ చాలా పెద్ద ఎత్తున ప్రారంభిస్తున్నాం అని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ జిల్లా చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కన్వీనర్లు, కో కన్వీనర్లు తమ అభిప్రాయాలను స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు కంది సూర్యనారాయణ, మర్కంటి భూమన్న, పచ్చిపాల సుబ్బయ్య, దూడల బుచ్చయ్య, ముంజల బిక్షపతి గౌడ్, బల్దే మల్లేశం, టి ఎన్ స్వామి, రావుల సురేష్, చౌదర్పల్లి పర్వతాలు, సిరిగిరి కృఎష్ణ, మురళీకృఎష్ణ ఆచారి, భగవాన్ దాస్, కొంగల పాండు, బొగ్గు ఆంజనేయులు, సునీల్ చంద్ర, పోతిరెడ్డి రమణ, కొత్తపల్లి మల్లయ్య, సాప శివ రాములు నేత, రాజకుమార్, గుడిపల్లి ఓడేలు, పంబాల దుర్గాప్రసాద్, హనుమంతుల రామ్ జోషి, ఓంకార్, ఈ రాజ్ కుమార్, లక్ష్మణ్ నాయక్, జెల్లీ స్రవంత్, గువ్వల శ్రీనివాసులు, దేవరపాగ కృఎష్ణయ్య, డి మౌనిక, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక దృఢత్వానికి ఎంతగానో దోహద పడతాయి

- భగత్ సింగ్ స్ఫూర్తితో యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- ఆర్. తిరుమలై రామన్,ఏ ఐ వై ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):మానసిక దృఎఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని, భగత్ సింగ్ స్ఫూర్తితో యువత దేశ అభివృఎద్ధిలో భాగస్వాములు కావాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై రామన్ పిలుపునిచ్చారు. ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి ని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ టోర్నమెంట్ కు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మొదటి రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై రామన్ మాట్లాడుతూ... క్రీడలు శరీర ఎదుగుదలకు,మానసిక స్థైర్య పెంపుదలకు ఉపయోగపడుతుందని వారు అన్నారు. భగత్ సింగ్ కు మన దేశం ఏమి చేసిందని ఆలోచించకుండా.... దేశానికి భగత్ సింగ్ చేసిన నిస్వార్థం సేవలను గుర్తించాలని, తద్వారా భగత్ సింగ్ అడుగుజాడల్లో నేటి యువత నడిస్తే సామాజిక స్పృఎహ అలవర్చుకోవచ్చని వారు ఉద్ఘాటించారు.కానీ నేటి పాలకులు భగత్ సింగ్ చరిత్రను వక్రీకరించి గోబెల్స్ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారని, ఈ గోబెల్స్ ప్రచారాన్ని సైద్ధాంతిక అవగాహన కల్గిన నేటి యువత తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా పాలకులు క్రీడారంగాన్ని విస్మరిస్తున్నారని, క్రీడలకు సరైన నిధులను బడ్జెట్ లలో మంజూరు చేయడం లేదని ఆవేదన



వ్యక్తంచేశారు. గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలని, క్రీడాకారులను గుర్తించి వారికి అన్ని రకాల సహకారం, గుర్తింపు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏ ఐ ఎస్ ఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి గ్యారా నరేష్, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ఆర్. బాలకృఎష్ణ, నెర్లకంటి శ్రీకాంత్,సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్టుకింద శ్రీనివాస్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, నేతలు మాజీద్, కళ్యాణ్, అనిల్, మహేష్, లతో పాటు 10జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# బి.జె.పి. హైదరాబాద్ లోక్సభ నియోజకవర్గం అభ్యర్థి మాధవి లత విజయం ఖాయం

## పవన్కుమార్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బి.జె.పి. హైదరాబాద్ లోక్సభ అభ్యర్థి మాధవి లత రాబోవు ఏన్నికల్లో ఘన విజయం సాధించడం తథ్యమని, హైదరాబాద్ లోక్సభ సీటును ఈసారి మజ్లీస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి ఓటమి తథ్యమని రాంనాస్పురా డివిజన్ బి.జె.పి. సీనియర్ నేత పవన్కుమార్ జోస్యం పలికారు. సోమవారం రాంనాస్పురా డివిజన్లోని మోఛిగల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం పవన్కుమార్ మాట్లాడుతూ మాధవి లత మహిళా శక్తి అని, ఈసారి మహిళా శక్తి చేతిలో అసదుద్దీన్ ఓటమి పాలుకావడం ఖాయమని ఆయన చెప్పారు. పాత బస్తీలో స్వయంగా ముస్లీం మహిళలు మాధవి లతకు సంపూర్ణ మద్ధతును ప్రకటిస్తున్నారని,పాత బస్తీని మజ్లీస్ పార్టీ తమ చెప్పు చేతుల్లో పెట్టుకుని,పాత బస్తీ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడి,తమ పబ్బం గడుపుకుందన్నారు. పాత బస్తీ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అసదుద్దీన్ ఓవైసీకి ఇదే చివరి ఏన్నికలు అని,ఈసారి జరిగే లోక్సభ ఏన్నికల్లో బి.జె.పి. అభ్యర్థి మాధవి లతా విజయాన్ని ఏ శక్తులు అడ్డుకోలేరని,ఆమె విజయం యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలకే ఎంతో గర్వకారణంగా నిలుస్తుందన్నారు. రజాకార్ల పార్టీ అయిన మజ్లీస్ పార్టీకి ఈసారి మాధవి లత గుణపాఠం నేర్పడం ఖాయమని ఆయన చెప్పారు. పాత బస్తీ ప్రజలందరు ఎంతో ఉత్సాహంతో మాధవి లత గెలుపుకోసం ఇప్పటినుంచే రాత్రింబవళ్లు పనిచేసి,ఆమె విజయానికి బ్రహ్మరథం పట్టాలని ఆయన కోరారు.

# నేడు రవీంద్ర భారతిలో భారతీయ సంస్కృతి-అంతర్జాతీయ సాంస్కృతిక సంబర మహొత్సవ వేడుకలు-డా. శాంతి కృష్ణ



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః శ్రీశాంతి క్రిష్ణ సేవా సమితి,తెలంగాణ రాష్ట్ర భాషా-సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో ఈనెల 19వ తేదిన సోమవారం ఉదయం రవీంధ్ర భారతి మెయిన్ హాల్లో కవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ (యు.ఎస్.ఏ.),విశ్వ కర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్ల సహకారంతో "భారతీయ సంస్కృతి-అంతర్జాతీయ సాంస్కృతిక సంబర మహోత్సవాలు, వి.కె.ఎఫ్.ఎస్.టి. వారిచే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం ప్రొత్సాహంకోసం ఈ మహోత్సవాలకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు విశ్వ కళా విరాట్ ,ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత,సహస్ర మహోత్సవ సామ్రాట్ డా. శాంతి కృష్ణ ఆచార్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మహోత్సవ సంబరాల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు సి.సి.ఎస్. విభాగం టీమ్ -5 ఏ.సి.పి. కె.ఎం. కిరణ్కుమార్ గార్కి ఆత్మీయ గౌరవ సన్మాన సత్కారం కార్యక్రమంకూడ ఉంటుందన్నారు. ఈ సంబరాల మహోత్సవాలకు భారీగా ఆత్మీయులు,కళాభిమానులు,శ్రేయోభిలాషులు, బంధు,మిత్రులందరు తప్పని సరిగ్గా పాల్గొని మహోత్సవాలను దిగ్విజయం చేయాలని డా. శాంతి కృష్ణ ఆచార్య కోరారు. పూర్తి వివరాలకు ఫోన్ 9849262619,9390996446 అనే నెంబర్లను సంప్రదించాలని డా. శాంతి కృష్ణ ఆచార్య తెలిపారు.



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః భవాని కాలనీలోగల శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయంలో సోమవారం రాకేష్ చారి జన్మదినోత్సవంను పురస్కరించుకుని ఆయన శ్రీషిర్డీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి రాకేష్ చారిని ఆశీర్వదించి,తీర్థ,ప్రసాదాలను అందజేశారు.

# చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం

- పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి కార్యకర్తలు శ్రమించాలి
- చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: : పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఉప్పరపల్లి సామ భూపాల్ రెడ్డి గార్డెన్ లో ఆదివారం అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి విస్తృాఎత కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని బిజెపి బలంగా ఉందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదన్నారు. గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక హామీలు,గ్యారెంటీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు బీజేపీ పార్టీలో ప్రతి కార్యకర్తకు ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కలుగుతుందన్నారు.అదేవిధంగా చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ గెలువుకు ప్రతి ఒక్కరూ కృాఎషి చేయాలని,ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ప్రతి కార్యకర్త విస్తృాఎతంగా తీసుకుపోవాలని పేర్కొన్నారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి కార్యకర్తలు శ్రమించాలన్నారు. కేంద్రం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్నప్పటికీ, రాష్ట్రంలో వాటిని అమలు చేయక పోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ప్రేమ్ రాజ్, వై.శ్రీధర్,చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, బొక్క వేణుగోపాల్, అంజన్ కుమార్,కొమురయ్య, బొక్క బాల్ రెడ్డి, నందకిషోర్,బాబురావు,ఆడికే జనార్ధన్,బిక్షపతి యాదవ్,విజయ్ కుమార్, సుధాకర్, సత్యనారాయణ ముదిరాజ్, కిరణ్ చారి,బీరప్ప, మూల శ్రీనివాస్,చంద్రయ్య,మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థిని గెలిపించుకొని మరో మారు టిఆర్ఎస్ సత్తా చాటాలి

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :కర్మన్ ఘాట్ కొత్తకావు యాదవరెడ్డి గార్డెన్స్‌నలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో మల్కాజిగిరి భారస పార్టీ ఎం.పీ.అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని మరో మారు టిఆర్ఎస్ సత్తా చాటాలని కోరారు. అనంతరం అభ్యర్థి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గౌరవ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ , కేటీఆర్ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృాఎద్ధి చెందింది అని తెలిపారు.రాబోయే రోజుల్లో భారస పార్టీ తప్పకుండా వుంజుకుంటుంది అని తెలిపారు.కావున వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో ముద్దగోని రామ్మోహన్ గౌడ్,ఆనంతుల రాజిరెడ్డి,గజ్జల మధుసూదన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి,భవాని ప్రవీణ్ కుమార్,సామ తిరుమల రెడ్డి,సాగర్ రెడ్డి,జిట్టా రాజశేఖర్ రెడ్డి,రమేష్ ముదిరాజ్,చిత్తలూరి వెంకటేశ్వర్లు,డివిజన్ల అధ్యక్షులు వడ్రపసాద్ రెడ్డి,సత్యంచారి,రాజీరెడ్డి,చింతల రవికుమార్,లింగాల రాహుల్ గౌడ్,శ్రీశైలం యాదవ్,చిరంజీవి,జక్కిడి మల్లారెడ్డి,మల్లీశ్వరి రెడ్డి,పశ్రాంత్,మధు గౌడ్,సతీశ్, యాదగిరి,ఎల్.బి.నగర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రవి ముదిరాజ్,ఎల్.బి.నగర్ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు రంగేశ్వరి, యస్దని,డివిజన్ల మహిళా అధ్యక్షురాలు రోజా,ఆదిలక్ష్మి,అంజలి,లక్మి ప్రసన్న, మరియు పలువురు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళలు,పార్టీ అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతి శ్రీకాంత్ గౌడును ఘనంగా సత్కరించిన గౌడ సంఘాల నేతలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బిసి ఫైనాన్స్ కార్పోరేషన్ కు నూతన చైర్మన్ నియమితులైన నూతి శ్రీకాంత్ గౌడ్ ను గౌడ సంఘాల నేతలు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. సోమవారం నారాయణ గూడ లో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ పూల బొకేను అందజేసి , శాలువతో శ్రీకాంత్ గౌడ్ ను సత్కరిం చారు. అనంతరం అంబాల మాట్లాడుతూ... ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా గౌడ జాతి అభివృాఎద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ముఖ్యంగా యువతను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ద్వారా చేయూతనందించాలని తెలిపారు. అనంతరం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడు తూ... తనను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌడ జాతి అంతా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన జాతీ అభివృాఎద్ధికి చిత్తశుద్ధితో ఉన్నట్లు తెలిపారు. తాను నిరంతరం గౌడ సంఘాల నేతలకు అందుబా టులో ఉంటానని, తమకు ఏ సహాయం కావాల్సిన తనను సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల నాయకులు నక్కకృాఎష్ణాగౌడ్ ;మెరుగు రాజా గౌడ్ ;బొమ్మగాని శంకర్ గౌడ్; నర్సా గౌడ్ ;రాజు గౌడ్; ఉడుతల మధు గౌడ్ ;రమేష్ గౌడ్ లు పాల్గొన్నారు

# చిన్నారిపై బాలుడి అత్యాచారం?

ఎల్బీనగర్, మేజర్ న్యూస్: అభం శుభం తెలియని మూడేళ్ల చిన్నారిపై 13ఏళ్ల బాలుడు అత్యాచారం చేశాడు. ఈ సంఘటన సరూర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఓ కాలనీలో పక్క పక్క పోర్షన్లలో రెండు కుటుంబాలు అద్దెకు ఉంటున్నాయి. ఆదివారం సాయంత్రం ఓ కుటుంబానికి చెందిన 3 సంవత్సరాల చిన్నారి దాబాపై ఆడుకుంటోంది. అదే సమయంలో మరో కుటుంబానికి చెందిన 13 సంవత్సరాల బాలుడు వెళ్లి చిన్నారిపై అత్యాచారం చేశాడు. బాలికపై అత్యాచారం జరిగినట్లు సమాచారం తెలిసిన తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని బాలుడిని అదువులోకి తీసుకున్నారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేపట్టడం జరిగిందని పోలీసులు తెలిపారు. చట్టప్రకారం మైనర్ అయిన దృాఎశ్య కేసు వివరాలు బహిర్గతం చేయలేక పోతున్నామని, పూర్తి స్థాయిలో దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# మల్‌రెడ్డి రాంరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

అందరికి అందుబాటులో ఉంటా - బాధ్యతతో పని చేస్తా

తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన మల్‌రెడ్డి రాంరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ సాగుతోంది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు అభిమానులు పెద్ద ఎత్తున కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తో కలిసి రాష్ట్ర అభివృద్ధ కోసం పనిచేస్తానన్నారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా తనను సంప్రదించవచ్చని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకుకునిగా, క్రమ శిక్షణ కల్గిన కార్యకర్తగా పార్టీతో పాటు కార్యకర్తల సంక్షేమం కోసం తన వంతు కృసి చేస్తానని ఈ సందర్భంగా రాంరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంజులారెడ్డి, వేణు యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, గజ్జి శ్రీనివాస్‌యాదవ్, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు జయమ్మ, జైపాల్‌రెడ్డి, సుజాతరెడ్డి, అరుణ్, భాను, శరత్‌రెడ్డి, సంజీవరెడ్డి, భాస్కర్‌చారి, వెంకటేష్, గోవర్ధన్, రవి, నారాయణ, స్వామి, సౌమ్యరెడ్డి, స్వప్న, భాస్కర్, జానీపాషా, షఫీ, ఖలీల్, కృష్ణారెడ్డి, విజయ్, శ్రీను, భరత్‌రెడ్డి, చందు, శాంతప్ప, బీర బాలక్రిష్ణ, అరవింద్, ప్రేమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

12

# పీవీఆర్ ఐనాక్స్ పాస్‌పోర్ట్: 4 సినిమాలు కేవలం రూ. 349 మాత్రమే



హైదరాబాద్, మేజర్ న్యూస్ : దక్షిణ భారత రాష్ట్రాల్లోని సినీ అభిమానులకు ఇప్పుడు అందుబాటులో పాస్పోర్ట్ భారతదేశవు మొదటి సినిమా–సబ్స్క్రిప్షన్ ప్లాన్తో ఇప్పుడు నెలకు రూ. 349లకే వీక్ డేస్ లో 4 సినిమాలను ఆస్వాదించండి. ప్రీమియం ఫార్మాట్స్ రిక్లైనర్స్ కు అప్గ్రేడ్ చేయడం, స్నేహితులు, కుటుంబ సభ్యుల కోసం రీడీమ్ చేసుకునే ఎంపిక వంటి కొత్త ఫీచర్లతో లోడ్ చేయబడింది. భారతదేశవు అతిపెద్ద మల్టీప్లెక్స్ చెయిన్ అయిన పీవీఆర్ ఐనాక్స్ లిమిటెడ్ తన నెలవారీ సినిమా సబ్స్క్రిప్షన్ సర్వీస్ పాస్పోర్ట్ రెండో ఎడిషన్ను ప్రారంభించింది. ఇది విలువైన వినియోగ దారుల అభిప్రాయం ఆధారంగా రీడిజైన్ చేయబడింది. ఇప్పుడు దక్షిణ భారత రాష్ట్రాలతో సహా దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న పాస్పోర్ట్ మరింత వినియోగదారు స్నేహపూర్వకంగా ఉంటుంది. ఉత్తేజకరమైన కొత్త ఫీచర్లు, తక్కువ షరతులతో లోడ్ చేయబడింది.నిన్నటి నుండి చందాదారులు సరసమైన ధరలో చలనచిత్రాలను చూసే అవకాశం ఉంటుంది. సోమవారం నుండి గురువారాల వరకు, చందాదారులు నెలకు 4 సినిమాల వరకు కేవలం రూ.349లకే చూడవచ్చు. పాస్పోర్ట్ ద్వారా మరొకరికి టిక్కెట్లను కొనుగోలు చేసి రీడీమ్ చేసుకునే అవకాశం కూడా చందాదారులకు ఉంది. సబ్స్క్రైబర్లు రిక్లైనర్లపై లేదా ఐమాక్స్, ఐస , స్క్రీన్ యెక్స్, ఎం ఎక్స్ 4 డి, 4 డి ఎక్స్ వంటి ప్రీమియం ఎక్స్ పీరెన్షియల్ ఫార్మాట్లలో చలనచిత్రాలను చూడాలను కుంటే, వారు పాస్పోర్ట్ కూపన్పై అదనంగా రూ. 150 రుసుము చెల్లించాలి. తద్వారా అంతకంటే ఎక్కువ ఆనందించే అనుభవాన్ని పొందవచ్చు. అయితే, ఈ ఫీచర్ దక్షిణ భారత మార్కెట్లలో అందుబాటులో లేదు.సినిమా ప్రేమికులు తమ పీవీఆర్ ఐనాక్స్ పాస్పోర్ట్ 2.0ని పీవీఆర్ ఐనాక్స్ యాప్ లేదా వెబ్సైట్, పేటీఎం ద్వారా పొందవచ్చు. సబ్స్క్రైబర్లు మొత్తం రూ.1047 ముందస్తుగా చెల్లించి 3–నెలల సభ్య త్వాన్ని కొనుగోలు చేసే అవకాశం కూడా ఉంటుంది, ఇది వారికి రూ. 350 విలువైన ఫుడ్ వోచర్లను అందజేస్తుంది. ఈసారి కేవలం 50,000 పీవీఆర్ ఐనాక్స్ పాస్పోర్టు మాత్రమే అందుబాటులో ఉన్నందున, సినిమా–ప్రియులు తమ తిరుగులేని సినిమా ప్రయాణం కోసం పాస్పోర్ట్ లను వెంటనే తీసుకోవడం మంచిది.పీవీఆర్ ఐనాక్స్ పాస్పోర్ట్ 2.0 ప్రారంభం గురించి పీవీఆర్ ఐనాక్స్ లిమిటెడ్ సహ–సీఈఓ గౌతమ్ దత్తా మాట్లా డుతూ, మా పీవీఆర్ ఐనాక్స్ పాస్పోర్ట్ మొదటి ఎడిషన్ సినీ ప్రేక్షకుల నుండి చాలా ప్రేమాభిమానాలను, ప్రశంసలను పొందింది, మేం దీన్ని ఎలా మెరుగుపరుచవచ్చు, దేశంలో చలనచిత్రాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి పాస్పోర్ట్ సామర్థ్యాన్ని జోడించడంపై అనే దానిపై వినియోగదారుల నుండి అర్ధవంతమైన అభిప్రాయాలు వచ్చాయి. మేం ఇప్పుడు సగర్వంగా రిఫష్ చేసిన సంస్కరణను ప్రకటిస్తున్నాం. ఇది పూర్తిగా వినియోగదారులకు అనుకూలమైనది, ధర–ఘర్షణ సవాలును అధిగమిస్తుంది. మన దేశంలో సినిమా అల వాట్లను నిజంగా మార్చడానికి మాకు వీలు కల్పిస్తుంది. ప్రేక్షకులను మరిన్ని జానర్ల నుండి మరింత కంటెం




ట్ను అన్వేషించడానికి వీలు కల్పించేటప్పుడు, ఇలాంటి ప్రతిపాదన పెద్ద లేదా చిన్న సినిమాలకు ఎక్కువ మంది ప్రేక్షకులను తీసుకురాగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.గౌతమ్ ఇంకా ఇలా అన్నారు, ఈసారి, పీవీఆర్ ఐనాక్స్ పాస్పోర్ట్ దక్షిణాది రాష్ట్రాల్లో కూడా అందుబాటులో ఉంటుంది. ఇది నిజంగా పాన్–ఇండియాగా మారుతుంది. పీవీఆర్ ఐనాక్స్ పాస్పోర్ట్ కోసం ఆకట్టుకునే ప్రీ–రిజిస్ట్రేషన్లతో మేం ఇప్పటికే చాలా ప్రేమను, అద్భుతమైన ప్రతిస్పందనను అందుకున్నాం. మిమ్మల్ని సినిమాల్లో తరచుగా చూడాలని మేం ఎదురుచూస్తున్నాం. స్టెల్లార్ లైన్–అప్తో, పాస్పోర్ట్ కోసం చందాదారులు రాబోయే నెలల్లో చాలా సరసమైన ధరలకు కంటెంట్ ఎంపికల విస్తృత శ్రేణికి ప్రాప్యతను కలిగి ఉంటారు. బడే మియాన్ చోటేమియా, పుష్ప 2, సింగం ఎగైన్, మైదాన్, జిగ్రా, వెల్కమ్ టు ది జంగిల్, మరియు స్త్రీ 2 వంటి చిత్రాలు ఎక్కువగా ఎదురుచూస్తున్న టైటిల్స్ లో ఉన్నాయి. హాలీవుడ్ చలనచిత్ర శ్రేణిలో గాడ్జిల్లా ఎక్స్ కాంగ్: ది న్యూ ఎంపైర్, ది ఫాల్ గై, ఫ్యూరియోసా: ఎ మ్యాడ్ మాక్స్ సాగా, డెడ్పూల్‌వుల్వరైన్, కింగ్డమ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్ మరియు ఎ క్వైట్ ప్లేస్: డే వన్ వంటి ఎదురు చూసే టైటిల్స్ చాలా ఉన్నాయి.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ నుండి సీనియర్ నాయకుడు సి.సుంకన్న ఆధ్వర్యంలో శ్రీ వివేకానంద నగర్ చౌరస్తావద్ద సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేసారు. వీరందరికి కూకట్పల్లి నియోజకవర్గం ఇన్చార్జి బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు కృష్ణమూర్తి, మోహన్రావు, అశోక్, కృష్ణ, కొండయ్య, అమ్ములమ్మ, సౌజన్య, హనుమంతరావు, కోటేష్, సిహెచ్. రామారావు, కె.శ్రీనివాసరావు, బాలు సుమారు 100 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ అల్లాపూర్ డివిజన్ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజాపాలన, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధినేష్, సతీష్రెడ్డి, తూము వేణు, సయ్యద్బాబు, రెస్మా, విఠల్రెడ్డి, వేముల సత్యం, నరసింహ, ఆదిరెడ్డి, కనకయ్య, రంగారావు, పి.వేణు, రాజ్యమ్మ, భర్కత్, అబ్దుల్లా, మొయిద్, సురేందర్, రాము, వెంకటేష్, శేఖర్ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో సువిధ-మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కేంద్ర ఎన్నికల కమీషన్ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్డ్‌ను విడుదల చేసిన నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్‌ను పకడ్బందిగా అమలు జరిగేలా పకడ్బందిగా ఏర్పాటు చేయాలని అధికారులను హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సముదాయంలో సువిధ,మానిటరింగ్ సెల్‌ను లాంఛనంగా ఏర్పాటు చేసి ప్రసంగించారు. అనంతరం జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తన నియామవాళి ఉల్లంఘున జరుగకుండా ఎన్నికల ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా తగిన ఏర్పాట్లు ఇప్పటినుంచే చేపట్టాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేయనున్న సువిధ,మానిటరింగ్ సెల్ గదులు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించి,అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ. సదానందం, ఐ.టి. సెల్ ప్రదీప్ సింగ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అపోలోలో డాక్టర్ మోసోభి ప్రత్యేక మాస్టర్ క్లాస్

హైదరాబాద్, మార్చి 2024: యునైటెడ్ కింగ్‌డమ్‌లో తమ కెరీర్‌లో ముందుకు సాగాలని అనుకునే వైద్య నిపుణులు, విద్యార్థుల కోసం అపోలో మెడికల్ కాలేజీలో అపోలో ఎడ్యుకేషన్ యూకే ఆధ్వర్యంలో ప్రపంచ ప్రఖ్యాత ఉక్మాలా/ప్లాబ్ (/) సీఈవో, ఫౌండర్ డాక్టర్ మో సోభి 'ప్రత్యేక మాస్టర్‌క్లాస్' తీసుకున్నారు. భారతదేశం, యూకే మధ్య వైద్య విద్య శిక్షణా అవకాశాలను మెరుగుపరచడానికి అపోలో ఎడ్యుకేషన్ యూకే అడుగులో ఇది ఒక భాగం. ఈ సందర్భంగా డాక్టర్ మో సోభి మాట్లాడుతూ ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేయడానికి కావాల్సిన లైసెన్స్ పొందడానికి మూడు దశలు ఉన్నాయన్నారు. అవి ఒకటి ఇంగ్లీష్ పరీక్ష అన్నారు. ఇంగ్లీష్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన రెండేళ్లలోపు ఉక్మాలా స్టెప్ 1, స్టెప్ 2 ఈ రెండు పరీక్షలను పూర్తి చేయాల్సి ఉందన్నారు. దీని కోసం మీరు మెడికల్ డిగ్రీ, ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలన్నారు. ఈ మాస్టర్‌క్లాస్ ఉక్మాలా / ప్లాబ్ పరీక్షకు సంబంధించిన వన్ డే ప్రోగ్రామ్ ఇది. సమగ్ర అభ్యాసానికి ఉన్న అవకాశాన్ని అందించింది. మరో మాస్టర్‌క్లాస్ చిత్తూరులో ఈనెల 18వ తేదీన అపోలో నాలెడ్జ్ సిటీ ఆడిటోరియంలో నిర్వహించనున్నారు. ఈ సెషన్‌లు భారతీయ వైద్య గ్రాడ్యుయేట్‌లకు ప్రొఫెషనల్, లింగ్విస్టిక్ అసెస్‌మెంట్స్ బోర్డ్ ఎగ్జామినేషన్‌ను నావిగేట్ చేయడానికి అవసరమైన జ్ఞానం,నైపుణ్యాలను అందించడానికి వ్యూహాత్మకంగా రూపొందించబడ్డాయి. ఇది యూకేలో వైద్య విద్య అభ్యాసానికి కీలకమైన దశ. ప్రముఖ డాక్టర్ మో సోభి ఉక్మాలా / ప్లాబ్ పరీక్షలను క్లియర్ చేయడానికి, యూకే జనరల్ మెడికల్ కౌన్సిల్ (జీఎంసీ)లో నమోదు చేసుకోవడానికి



ప్రపంచవ్యాప్తంగా 3500 పైగా వైద్యులకు శిక్షణ ఇచ్చారు. డైనమిక్ టీచింగ్ విధానానికి, సమగ్ర శిక్షణా కార్యక్రమానికి ఆయన ప్రసిద్ధి చెందారు. ఈ ఈవెంట్ అపోలో ఎడ్యుకేషన్ యూకే అంతర్జాతీయ వైద్య ప్రమాణాలను పెంపొందించడానికి,భారతీయ వైద్య నిపుణులు ప్రపంచ అవకాశాల కోసం సన్నద్ధమయ్యారని తెలియజేస్తుంది. ఉక్మాలా / ప్లాబ్ శిక్షణలో డాక్టర్ సోభీ అనుభవం, సమర్థవంతమైన వ్యూహాలు, పరీక్ష సూక్ష్మ నైపుణ్యాలను అర్థం చేసుకోవడం ద్వారా పాల్గొనేవారు ప్రయోజనం పొందుతారు. ఈ కార్యక్రమంలో ఉక్మాలా / ప్లాబ్2 శిక్షణతో పాటు భారతదేశంలో ఆంగ్ల భాషా శిక్షణ, ప్లాబ్ 1 శిక్షణ, యూకేలోని అపోలో క్రూ క్యాంపస్‌లో అందించబడిన నివాస వసతి సౌకర్యాలు వంటి ప్రయోజనకరమైన ఆఫర్‌లు కూడా ఉన్నాయి.డాక్టర్ మో సోభి యునైటెడ్ కింగ్‌డమ్‌లోని క్రూలో అపోలో ఎడ్యుకేషన్ యూకే క్యాంపస్‌లో ఉక్మాలా / ప్లాబ్ 2 అకాడమీని నడుపుతున్నారు. ఈ క్యాంపస్ వైద్య విద్య, శిక్షణా కార్యక్రమాలను అందించడానికి 45 ఎకరాలలో ఉంది. ఆసక్తి గల అభ్యర్థులు అపోలో టీమ్ సపోర్ట్ తో భారతదేశంలో ఆంగ్ల భాష, ప్లాబ్ 1 పరీక్షలను పూర్తి చేయవచ్చు. అపోలో ఎడ్యుకేషన్ యూకే క్యాంపస్‌లో ఉక్మాలా / ప్లాబ్ 2 శిక్షణ కోసం అభ్యర్థులకు సపోర్ట్ ఇవ్వనుంది. ప్లాబ్ పరీక్ష ఉక్మాలా అనే కొత్త ఫార్మాట్‌కి మారుతున్నందున అభ్యర్థులు సపోర్ట్ కోసం వెతుకుతున్న సమయం ఇది. ఉక్మాలా కోసం అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడానికి సన్నద్ధమైన కొన్ని అకాడమీలలో డాక్టర్ మో సోబి ఒకరు. ఆయన ఈ పరీక్షపై తన పుస్తకాన్ని త్వరలో ప్రారంభించబోతున్నారు. అపోలో ఎడ్యుకేషన్ యూకే గురించిఅపోలో ఎడ్యుకేషన్ యూకే (ఏఈయూకే) అపోలో హాస్పిటల్స్ గ్రూప్‌లో భాగంగా ప్రపంచ ఆరోగ్య సంరక్షణ విద్య, శిక్షణను వ్యాప్తి చేయడానికి కట్టుబడి ఉంది. ఆవిష్కరణ, శ్రేష్ఠతపై దృష్టి సారించి,అపోలో ఎడ్యుకేషన్ యూకే ప్రపంచవ్యాప్తంగా వైద్య నిపుణుల కోసం అవకాశాలను సృష్టించడంలో ముందంజలో ఉంది. ఏఈయూకే అనేది ఎన్హెచ్ఎస్ కి, యూకేలోని ప్రైవేట్ క్లయింట్‌లకు నైపుణ్యం కలిగిన ఆరోగ్య సంరక్షణ నిపుణుల ప్రదాత. నిపుణుల బృందం ఆరోగ్య సంరక్షణ సంస్థల అవసరాలను అర్థం చేసుకుంటుంది. వైద్యులు, నర్సులు, రేడియాలజిస్ట్‌లు, అనుబంధ ఆరోగ్య సంరక్షణ నిపుణులతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న విభిన్న ఆరోగ్య సంరక్షణ నిపుణులతో వారిని కలుపుతుంది. ఏఈయూకే యూకే ఉత్తర భాగంలోని క్రూవ్‌లో 800 పడకల వసతి సౌకర్యంతో పాటు45 ఎకరాల క్యాంపస్‌ను నిర్వహిస్తుంది.

## మాజీ హెూం మంత్రి దేవేందర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 18, 2024: మహేశ్వరం, తుక్కుగూడలోని మాజీ హోం మంత్రి దేవేందర్ గౌడ్ నివాసంలో చేవెళ్ల పార్లమెంటు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి అందేల శ్రీరాములు యాదవ్, విక్రమ్ గౌడ్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య చరిత్ర సినిమాపై జిల్లాల కమిటీలతో ప్రత్యేక సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రను నేటి తరానికి,ముందు తరానికి తెలియజేయవల్సిన అవసరం ఎంతో ఉందని దొడ్డి కొమరయ్య మనవడు దొడ్డి చంద్రం పిలుపునిచ్చారు. సోమవారం అబిడ్స్ హనుమాన్ టెక్డీలోగల బి.సి.సి.ఈ. భవనంలో దొడ్డి కొమరయ్య సినీమా డైరెక్టర్ ఎం. సేనాపతి అధ్యక్షతన నిర్వహించిన దొడ్డి కొమరయ్య సినీమా నిర్మాణంపై 33 జిల్లాల జిల్లా కమిటీలతో ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం దొడ్డి చంద్రం మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య గుండె ధైర్యంతో పోషించిన పాత్ర ఏన్నటికి మర్చిపోలేనిదన్నారు. దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రకు సంబంధించి సినామా నిర్మాణంకోసం రాష్ట్రంలోని 33 జిల్లాల్లోను తిరుగుతూ ప్రతి జిల్లాలో అన్ని కుల సంఘాల నాయకులను ఒకే చోటున కూర్చొబెట్టి సినీమా నిర్మాణం గురించి వివరిస్తున్నట్లు ఆయన చెప్పారు. సినీమా నిర్మాణంకోసం సబ్బండ వర్గాలతో,జిల్లా కమిటీలు వేస్తూ అందరిని భాగస్వామ్యం చేయడం చాలా గొప్ప ప్రయత్నంఅని,ప్రపంచ సినీ చరిత్రలో ఏ దర్శకుడుకూడ అన్ని వర్గాల ప్రజలతో సినీమాను తీయలేదని ఆయన గుర్తు చేశారు. గతంలో దొడ్డి కొమరయ్య చరిత్రను కావాలనే కొందరు బయటికి రాకుండా అడ్డుకున్నారని,తెలంగాణ అన్ని సబ్బండ వర్గాల ప్రజలద్వారా ఈ సినీమాను నిర్మించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. దొడ్డి కొమరయ్య కోరుకున్న సమ సమాజ స్థాపనకోసం ప్రతి ఒక్కరు పోరాడాలని,ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న తెలంగాణలోనున్న అన్ని సబ్బండ వర్గాలకు,ప్రజలకు తాను మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చిత్ర దర్శకుడు సేనాపతి ప్రసంగిస్తూ గత 8నెలలు,33 వారాలు,250 రోజులపాటు 15వేల కిలోమీటర్లు తిరిగి ఇప్పటివరకు అన్ని సబ్బండ వర్గాల ప్రజలచేత జిల్లా కమిటీలు వేశామన్నారు. జిల్లా కమిటీలు వేయడంకోసం సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు,పేరునా కృతజ్ఞతుల తెలియజేస్తున్నట్లు కొడ్డి కొమరయ్య జయంతిని పురస్కరించుకుని ఈ సినీమా షూటింగ్స్ వచ్చే నెల 3వ తేదిన జనగామ జిల్లా దేవరుప్పల మండలం కడివెండి గ్రామంలో తెలంగాణలో ఉన్న 150 కులాల రాష్ట్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో దొడ్డి కొమరయ్య సినీమా నిర్మాణంకోసం ఏర్పడ్డ 33 జిల్లాల జిల్లా కమిటీల నిర్వహణలో షూటింగ్‌ని పెద్ద ఏత్తున ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలనుంచి వచ్చిన దొడ్డి కొమరయ్య సినీమా నిర్మాణ జిల్లా చైర్మన్లు, వైస్ చైర్మన్లు,కన్వీనర్లు,కో-కన్వీనర్లుకూడ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు వీరుడు కంది సూర్య నారాయణ,మర్కంటి భూమన్న,పచ్చిపాల సుబ్బయ్య, దూడల బుచ్చయ్య,ముంజుల బిక్షపతిగౌడ్,బల్దే మల్లేశం,టి.ఎన్.స్వామి,రావుల సురేష్,చౌదర్‌పల్లి పర్వతాలు,సిరిగిరి కృష్ణ, మురళికృష్ణ ఆచారి, భగవాన్ దాస్,కొంగల పాండు,బొగ్గు ఆంజనేయులు,సునీల్ చంద్ర,పోతిరెడ్డి రమణ,కొత్తపల్లి మల్లయ్య,సాప శివరాములు,రాజకుమార్, గుడిపల్లి ఓడేలు, పంబాల దుర్గా ప్రసాద్, హనుమంతుల రామ్ జోషి, ఓంకార్, ఈ. రాజ్‌కుమార్,లక్ష్మణ్ నాయక్, జెల్లీ స్రవంత్, గువ్వల శ్రీనివాసులు, దేవరపాగ కృష్ణయ్య, డి. మౌనిక, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోమటి బస్తీ-మెహర్‌బాబా టెంపుల్-సంతోషిమాతా దేవాలయం వరకు బిటి రోడ్డు వేయాలి-బద్దం సతీష్‌గౌడ్



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్‌ఃగన్‌ఫౌండ్రి డివిజన్‌లోని ఈసామియాబజార్‌లో మాజీ మంత్రి స్వర్గీయ ఎం.ముఖేస్‌గౌడ్ హాయంలో వేసిన రోడ్డు తప్ప నేటికి ఈ పరిసరాల్లోగల రోడ్లు చాలా అధ్వాన్నంగా మారాయని, వెంటనే బి.టి. రోడ్డును వేయాలని ఈసామియాబజార్ సిటిజన్స్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ కమిటీ ప్రధాన కార్యదర్శి బద్దం సతీష్‌గౌడ్ సోమవారం బల్దియా సర్కిల్ -14 డి.ఎం.సి.నుకల్సి వినతిపత్రం అందజేశారు. అనంతరం బద్దం సతీష్‌గౌడ్ మాట్లాడుతూ ఇసామియాబజార్‌లోని కోమటి బస్తీ,నానామియా గల్లీ,కట్టా బస్తీ,శివాలయం లైన్,టెలివిజన్ కేఫ్,లైన్ 4-6-425 లైన్ మెహర్ బాబా టెంపుల్ నుంచి సంతోషిమాతా టెంపుల్‌వరకు బి.టి. రోడ్డుచేసి,స్థానిక ప్రజల ఇబ్బందులను తొలగించాలని డి.ఎం.సి.ని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆశోక్, నరేందర్, చెందు, లోహిత్,నవీన్ గౌడ్, గాలి గణేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎన్‌జె ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి డైరెక్టర్ డా. శ్రీనివాసులును సత్కరించిన యూనిట్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃరెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె. ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి నూతన డైరెక్టర్‌గా డా. శ్రీనివాసులు నియమితులు కావడంపట్ల సోమవారం టి.ఎన్.జి.ఓ.ఎం.ఎన్.జె. యూనిట్ సభ్యులు శివకుమార్,చంద్రశేఖర్,రాజేష్, శివ,అమీదుల్లా,జగన్,విజయ్,సాయి ,రవిలు మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు.

# ఏఐటీయూసీ సమ్మె నోటిస్ పై ప్రతినిధులతో చర్చలు జరిపిన ఎన్‌హెచ్ఎం డైరెక్టర్

- 20వ తేదీ వరకు జీతాలు చెల్లిస్తామని ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ కర్నన్ హామీ - జీతాలు చెల్లిస్తే సంతోషం లేకపోతే సమ్మె యథావిధిగా కొనసాగుతుంది - ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న దాదావు 17వేల మంది ఉద్యోగులకు మూడు నెలలగా చెల్లించకుండా ఉన్న పెండింగ్ జీతాన్ని వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో ఈనెల 22 నుండి నిరవధిక సమ్మెను చేస్తామని ఏఐటియుసి ఇచ్చిన సమ్మె నోటీస్ పై నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్, తెలంగాణ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ తో జరిగిన చర్చలు ఆశాజనకంగా జరిగాయని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ తెలియజేశారు . సమ్మె నోటీసుపై కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్, డైరెక్టర్ ఆఫ్ నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ కర్నన్ పెండింగ్ లో ఉన్న జీతాలను ఈనెల 20 తారీకు వరకు చెల్లించనున్నట్లు హామీ ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు. 20వ తారీకు వరకు జీతాలు చెల్లిస్తే సంతోషమని లేనిపక్షంలో 22వ తేదీ నుండి సమ్మె యధా విధంగా కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని నేషనల్ హెల్త్ మిషన్లకు కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన 380 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్ తో సంబంధం లేకుండా ఉద్యోగుల జీతభత్యాలు చెల్లించాలని ఆయన ఆయన కమిషనర్ కోరారు.మార్చి 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా డిఎంహెచ్వో కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించి ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని నేటికి కూడా కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధుల్ని విడుదల చేయకుండా కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వమైనా దీనిని సరిచేసి కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేసి న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.డైరెక్టర్ చెప్పిన ప్రకారం ఈ నెల 20వ తేదీ లోవు జీతాలు వస్తే సంతోషమని లేని పక్షంలో తప్పనిసరి పరిస్థితుల్లో నిరవధిక సమ్మెకు వెళ్లనున్నట్లు వారు వివరించారు. కాంట్రాక్టు ఉద్యోగులు జీతాలు లేనందు వల్ల అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని ఇంటికిరాయిలు, పిల్లల ఫీజులు, నిత్యావసర వస్తువుల కొనుగోలుకు అనేక అవస్థలను అనుభవిస్తున్నారని వారు కమిషనర్ కు వివరించారు.ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ జీతాలు చెల్లించే విషయంలో కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలని జీతాల పై జరిగే పోరాటానికి ఎన్నికల కొడుకు ఇలాంటి సంబంధం లేదని వారు ఈ సందర్భంగా కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ కన్నా, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు రెండవ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు, రెండవ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బడేటి వనజ, ప్రధాన కార్యదర్శి బి శ్యామల, కోశాధికారి జే పద్మ రాష్ట్ర కార్యదర్శులు జ్యోతి, పీ.పద్మ, రాష్ట్ర నాయకులు రాజేశ్వరి , డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బావు యాదవ్, కార్యదర్శి బాలసుబ్రమణ్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాబార్డ్ అందించే దీర్ఘకాలిక రుణ పరిమితిని పెంచాలి




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 18 )సహకార బ్యాంకుల ద్వారా నాబార్డ్ అందించే దీర్ఘకాలిక రుణ పరిమితిని రూ.1.50 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాలని ఆమనగల్లు పిఎసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ కోరారు. ఆమనగల్లు డిసిసిబి పరిధిలో ఎకరా భూమి రూ.3 కోట్ల వరకు ధర పలుకుతున్న నేపథ్యంలో దీర్ఘకాలిక రుణ పరిమితిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాదులోని నాబార్డ్ కార్యాలయ సమావేశ భవనంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వివిధ రుణాల పరిమితి పెంచకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ బ్యాంకులను ఆశ్రయిస్తున్నారని, నాబార్డ్ ద్వారా అందించే రుణాలు, సబ్సిడీల చెల్లింపు అమలు లో సహకార సంఘాల పాలకవర్గాల ను భాగస్వాములను చేయాలని డిసిసిబి ద్వారా నాబార్డ్ అధికారులకు వెంకటేష్ విజ్ఞప్తి చేశారు .ఈ నేపథ్యంలో నాబార్డు అధికారులు డిసిసిబి పాలకవర్గం, అధికారులతోప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో నాబార్డు సిజిఎం చింతల సుశీల, ఆర్బిఐ సిజిఎం ప్రబోటి సమల్, నాబార్డు జిఎం పి.టి.ఉష, డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటయ్య, డైరెక్టర్ గంప వెంకటేష్ , సీఈఓ లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు. సమావేశంలో రుణపరిమితి పెంపు, సహకార రంగం బలోపేతం తదితర విషయాలపై చర్చించారు. సహకార బ్యాంకుల ద్వారా 6 నుంచి 8 ఎకరాల లోవు ఓవరాల్ రుణాలుగా అందిస్తున్న రుణ పరిమితి రూ.40 లక్షల నుంచి రూ.కోటి కి పెంచాలని, ఎడ్యుకేషన్ లోను రూ.25 లక్షల నుంచి రూ.60 లక్షలకు పెంచాలని అధికారులను కోరినట్లు వెంకటేష్ తెలిపారు. సబ్సిడీ రుణాలను వచ్చే నెల నుంచి అందిస్తామని నాబార్డ్ అధికారులు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. సహకార సంఘాల ద్వారా ఇచ్చే రుణాలపై పరిమితి విధించడం కారణంగా రైతులు ప్రైవేటు బ్యాంకులను ఆశ్రయించి నష్టపోతున్నారని సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకుపోయినట్లు ఆయన వివరించారు. డి సి సి బి పాలకవర్గం చేసిన ప్రతిపాదనలను బోర్డు దృష్టికి తీసుకు పోతా మని నాబార్డ్ అధికారులు తెలిపినట్లు వెంకటేష్ వివరించారు. సమావేశంలో డిసిసిబి డైరెక్టర్లు విష్ణువర్ధన్ రెడ్డి ,మంజుల రెడ్డి, రంగారెడ్డి ,వంశీ రెడ్డి, భూపాలరావు ,నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రంతో ఎంతో మేలు..

మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 18)ః చలివేంద్రంతో ఎంతో మేలు జరుగుతుందని నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని మాంగల్యం పౌండేషన్ చైర్ పర్సన్ కీర్తిలతా గౌడ్ జన్మదినం సందర్భంగా మణికొండలోని పౌండేషన్ ఆద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలివేంద్రంతో ఎండాకాలంలో వాహనదారులకు, స్థానికులకు దప్పిక తీర్చుకొవడానికి చల్లటి మజ్జిగతో ఉపశమనం పోందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, వీఆర్‌ఫర్‌యు సెక్రటరీ సీతారాం దాస్, వీఆర్‌ఫర్ మేనేజింగ్ ట్రస్టి అందె లక్ష్మణ్‌రావు, స్థానిక నాయకులు డాక్టర్ ప్రభ, శివగంగ, ఆరిఫ్, లక్ష్మీనారాయణ, భాను, విష్ణు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.